

# చైతన్యరథం

సమాజమే దేవాలయం... ప్రజలే దేవుళ్ళు

వసంతాల తెలుగుదేశం

**Voice of the leader**

కొవ్వూరులో తెలుగుదేశం కార్యకర్త ఎలుగంటి శ్రీనివాస్ పోలియోతో ఇబ్బంది పడుతూ పార్టీకి సేవ చేస్తున్నారు. శ్రీనివాస్ స్ఫూర్తి నన్ను కదిలించింది.



వాతావరణం
31° 24°-32°
గాలిలో తేమ 88%
పొడిగానే ఉంటుంది
ఆది 30° | సోమ 32° | మంగళ 31°

FIRST MULTIMEDIA E-PAPER IN ANDHRA PRADESH



# అదే జోరు, అదే స్పందన

## గోదావరి తీరంలో చంద్రన్నకు జనహారతి

తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు మూడురోజుల గోదావరి జిల్లా పర్యటన శుక్రవారంతో ముగిసింది. పర్యటన ఆసాంతం ఇంతకుముందెన్నడూ లేని రీతిలో ప్రజాస్పందన వ్యక్తమైంది. గజగజ వణికించే చలిలో అర్ధరాత్రి దాటాక సైతం చంద్రబాబు రాకకోసం వేలాదిమంది మహిళలు, వృద్ధులు, పిల్లలు, యువకులు ఎదురుచూస్తుండటం తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నాటి పరిస్థితులను స్ఫురణకు తెచ్చింది. కొవ్వూరులో శుక్రవారం ఉదయమే తన పర్యటన ప్రారంభించిన చంద్రబాబు రోడ్‌షో గా బయలుదేరి నిడదవోలు చేరుకోవటానికి దాదాపు ఆరుగంటల సమయం పట్టిందంటే ప్రజాస్పందన ఏ స్థాయిలో వుందో ఊహించుకోవచ్చు. అంతకుముందు తెలుగుమహిళల ఆధ్వర్యంలో జరిగిన మాటామంతీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రస్తుత ప్రభుత్వ హయాంలో తాము ఏవిధంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నదీ వారు చంద్రబాబుకు వివరించారు. మహిళల సామర్థ్యాన్ని గుర్తించి వారికి ఆస్తి హక్కు కల్పించటంతో పాటు అన్ని రంగాలలో ప్రోత్సహించింది తెలుగుదేశం పార్టీయే నని చెప్పారు. దేశ ఆర్థికమంత్రి కంటే ఇంటిని నడిపే మహిళా హోమ్ మినిస్టర్లే సమర్థులు అని చంద్రబాబు కొనియాడారు. టీడీపీ హయాంలో కంటే ప్రస్తుత ప్రభుత్వంలో కుటుంబ నిర్వహణా భారం ఎంత పెరిగిందనేది ఆత్మ పరిశీలన చేసుకోవాలని సూచించారు. మహిళా విద్యను ప్రోత్సహించటంతో పాటు విద్య ఉద్యోగాలు, రాజకీయ రంగంలో రిజర్వేషన్‌కు కల్పించిన ఘనత టీడీపీకే దక్కుతుందన్నారు. మహిళల స్వయం ఉపాధికి డ్వాక్రా సంఘాలను ఏర్పాటు చేయటంతో పాటు ప్రభుత్వ పథకాలు అన్నింటినీ మహిళల పేరుతోనే పెట్టినట్లు చంద్రబాబు వివరించారు. మహిళలకు తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని చంద్రబాబు వెల్లడించారు.

> "తెలుగుదేశం హయాంలోనే మహిళలకు గౌరవం పెరిగింది. అన్ని రంగాలలో సమాన హక్కులు కల్పించాం. స్వావలంబన ఏర్పడింది. మహిళా సాధికారతకు సార్థకత ఏర్పడింది.

LISTEN WATCH

**అభిప్రాయం**

పాత పథకాలకు జగన్ కొత్త పేర్లు పెట్టడం సమంజసమేనా?



| కాదు | అవును | చెప్పలేం |
|---|---|---|
| 90% | 5% | 5% |

రేపటి ప్రశ్న : చంద్రబాబు గోదావరి జిల్లా పర్యటన వైసీపీ నేతల్లో వణుకు పుట్టిందనుకుంటున్నారా?

**చైతన్య దీపిక**




రక్షించండీ! కాపాడండీ.

# ఇస్రో గూఢచర్యం కేసులో బెయిల్ రద్దు

ఇస్రో గూఢచర్యం కేసులో నలుగురికి ముందస్తు బెయిల్ మంజూరు చేస్తూ కేరళ హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను సుప్రీంకోర్టు కొట్టివేసింది. దీనిపై నాలుగు వారాల్లోగా నిర్ణయం తీసుకోవాలని జస్టిస్ ఎంఆర్ షా, జస్టిస్ సీటీ రవికుమార్‌లతో కూడిన ద్విసభ్య ధర్మాసనం హైకోర్టును ఆదేశించింది. 1994 నాటి ఇస్రో గూఢచర్యం వ్యవహారంలో శాస్త్రవేత్త నంబి నారాయణన్‌ను ఇరికించారని ఆరోపించిన కేసులో మాజీ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డీజీపీ) సహా నలుగురికి ముందస్తు బెయిల్ మంజూరు చేస్తూ కేరళ హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను సుప్రీంకోర్టు శుక్రవారం రద్దు చేసింది. ఈ అప్పీళ్లన్నింటిని అనుమతిందారు. అన్ని విషయాలను తిరిగి హైకోర్టుకు పంపడం జరిగింది. ఈ కోర్టు మెరిట్లపై ఏమీ గమనించలేదని సుప్రీంకోర్టు బెంచ్ అభిప్రాయ పడింది. ఉత్తర్వులు జారీ చేయడం హెచ్‌సికి సంబంధించినదని, ముందస్తు బెయిల్ దరఖాస్తులను ఈ ఆర్డర్ తేదీ నుంచి నాలుగు వారాల్లోగా ముందుగా నిర్ణయించాలని హైకోర్టుకు సూచించింది.

కొత్త సొబగులతో **చైతన్యరథం**

తెలుగులో తొలి మల్టీమీడియా ఈ-పత్రికగా చైతన్యరథం ఇవాల్టి నుంచి మిమ్మల్ని ఆకట్టుకోబోతోంది. తెలుగుదేశం పార్టీ భావజాలాన్ని ప్రతి ఇంటికి చేర్చడంతో పాటు, వర్తమాన అంశాలను ఆసక్తికరంగా మీ ముందుకు తీసుకురావటానికి చైతన్యరథం అధునాతన సాంకేతిక సొబగులతో రూపుదిద్దుకుంది. కొత్త రూపురేఖలపై మీ సలహాలను, అభిప్రాయాలను info@chaitanyaratham.org కి పంపండి.

LISTEN MORE

గోదావరి పేజీ 3



చంద్రబాబు పర్యటనతో వైసీపీ నేతల్లో వణుకు

ప్రజావాణి పేజీ 9



నిజాయితీ ఉంటే నిందితులను అప్పజెప్పాలి

ప్రత్యేకం పేజీ 10



తక్కువ పెట్టుబడి.. ఎక్కువ ఆదాయం

ప్రత్యేకం పేజీ 14



లోకేష్‌కు హైకోర్టులో ఊరట

చైతన్యరథం



సంక్షేమం, అభివృద్ధి అంటూ ప్రజల జీవితాలతో చెలగాట మాడుతున్న వైసీపీ నేతలకు బుద్ధి చెప్పాలి. ఒక చేత్తో ఇస్తూ మరో చేత్తో లాక్కుంటున్నారు. ఇదేనా సంక్షేమం.

– యనమల కృష్ణుడు, తుని నియోజకవర్గ ఇన్‌చార్జి

https://www.telugudesam.org/

# చంద్రబాబు పర్యటనతో వైసీపీ నేతల్లో ఓటమి వణుకు.. అందుకే రాద్ధాంతం

-ధీటుగా జవాబు చెప్పిన చంద్రబాబు
-తగ్గేదెలే అంటున్న టీడీపీ నేతలు

తెలుగుదేశం పార్టీ అధినేత రోడ్ షోలు, సభలకు విశేష స్పందనతో పార్టీలో నేతలు, కార్యకర్తలు ఉత్సాహంతో ఉప్పొంగి పోతున్నారు. దీంతో వైసీపీ నేతల్లో ఓటమి భయం పట్టుకుంది. ఇది జగన్‌మోహన్‌రెడ్డి బటన్ నొక్కుడు కార్యక్రమంలో 'నేను మిమ్మల్నే నమ్ముకున్నాను అంటూ ప్రజల నుద్దేశంచి మాట్లాడడంతో అతనిలో ఏదో నిర్లిప్తత కనిపిస్తోంది. అందుకే ఎక్కడికక్కడ చంద్రబాబు సభలను అడ్డుకునే ప్రయత్నం. ఎన్ని చేసినా అందుకు దీటుగా చంద్ర బాబు నాయుడు జవాబు చెప్పడం విశేషం. మొత్తంగా పశ్చిమలో మార్పు స్పష్టంగా కనిపిస్తోంది.



LISTEN

పోలవరం ప్రాజెక్టు పనులు 72 శాతం పూర్తిచేసి, ప్రస్తుతం ప్రతిపక్ష నేతగా చంద్రబాబుకు ప్రాజెక్టును చూసే అర్హత ఉంది. వాళ్ల అక్రమాలు బయటపడతాయనే భయంతోనే అడ్డుకోవడం. అక్రమాలు ప్రజలకు తెలియచేస్తాం.

## మూడున్నరేళ్లలో అస్తవ్యస్త పాలన అన్నిరంగాల వారిని మోసం చేశాడు

"మీ ఇంటికి – మీ కృష్ణుడు" ఇంటింటికి ప్రచార కార్యక్రమం. బాదుడే – బాదుడులో భాగంగా తుని మండలం,తాళ్లూరులో గ్రామ టీడీపీ కమిటీ ఆధ్వర్యంలో తుని టీడీపీ ఇంచార్జ్ యనమల కృష్ణుడు పర్యటించారు.గ్రామంలో ప్రతీ ఇంటికి తిరుగుతూ కర పత్రాలు పంచుతూ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మూడున్నర సంవత్సరా లలో మహిళలు, రైతులు, కార్మి కులు,వ్యాపారస్తులను,యువతను అన్ని రంగాల ప్రజలను మోసం చేశాడు. నిత్యావసర వస్తువుల ధరలు, గ్యాస్ సిలిండర్, పెట్రోల్,డీజిల్, సిమెంట్, ఇసుక, మట్టి ధరలు పెంచి సామాన్య ప్రజలను ఇబ్బందులుకు గురిచేస్తున్నాడు.

సర్వనాశనం

### అసమర్థుడికి అధికారం ఇచ్చాం

అసమర్థుడికి అధికారం ఇవ్వడంలో అన్ని రంగాలను నాశనం చేసాడు. మళ్ళీ రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా,రాష్ట్ర భవిష్యత్ బాగుపడాలన్నా తెలుగుదేశం పార్టీ అధి కారంలోకి రావాలి. చంద్ర బాబు నాయుడు ముఖ్య మంత్రి అవ్వాలని కోరారు.

భయం

## స్పందనకు తట్టుకోలేక చంద్రబాబునాయుడు దిష్టిబొమ్మ దహనం

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు మాజీ సీఎం నారా చంద్రబాబు నాయుడు చింతలపూడి పర్యటన విజయవంతం అయిందని ఆపార్టీ నేతలు హర్షం తెలిపారు. దీన్ని తట్టుకోలేక చింతలపూడిలో వైసీపీ నేతలు చంద్రబాబు దిష్టి బొమ్మను తగల బెట్టటం హేయమైన చర్య అని రాష్ట్ర ఎస్‌సి సెల్ కార్యదర్శి ఆకుమర్తి రామారావు, జిల్లా కార్యా నిర్వాహక కార్యదర్శి బి రాజ్ పాల్ కుమార్, బాకీ రాధాకృష్ణ, ఉండవల్లి చంద్ర రావు, సింహాద్రి రవి,గద్దె సతీష్ తదితరులు ఖండించారు. గుర్వాయిగూడెంలో టీడీపీ రూరల్ కమిటీ అధ్యక్షుడు సత్య నారాయణ సమావేశం నిర్వహించారు.



LISTEN

పిఠాపురంలో వర్మాస కావ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతీరోజు అయిదు రూపాయలకు అన్న క్యాంటీన్‌లో భోజనం పెట్టేస్తున్న టీడీపీ నేతలు

అక్రమాలు

పట్టుదల

## పోలవరం నా ప్రాణం పూర్తయ్యే వరకు వస్తూనే ఉంటా

ఒక సైకో పాలనతో రాష్ట్రం అధోగతిపాలవు. 3000 టీఎంసీల నీరును సముద్రంలోకి వృధా పోతుందని పట్టిసీమ ఎత్తిపోతలను పూర్తి చేసి డెల్టాకు నీరు అందించమన్నారు. రాయలసీమను రత్నాలసీమను చేయాలనుకున్నారన్నారు. పార్టీ అధికారంలో ఉంటే పోలవరం ప్రాజెక్టు పూర్తయ్యేదని పోల వరం పర్యటనలో చంద్రబాబు అన్నారు. పోలవరం నా ప్రాణం. నేను పెంచిన బిడ్డ పోలవరం పూర్తి అయ్యేవరకు మళ్లీ మళ్లీ పోలవరం వస్తాను అన్నారు.

గుప్పెడు అన్నం

## వర్మాస్ కావ్య ఫౌండేషన్ ద్వారా అన్న క్యాంటీన్

ప్రతి వారం వర్మాస్ కావ్య ఫౌండేషన్ ద్వారా పిఠాపురంలో అన్న క్యాంటీన్ పేరుతో పేదలకు ఉచిత భోజన సదుపాయం కలిపిస్తున్నారు. ఈ కార్యక్ర మంలో మాజీ ఎమ్మెల్యే వర్మ పాల్గొని భోజనాలు వడ్డించి వారితో పాటుగా భోజనం చేశారు. వర్మ మాట్లాడుతూ చంద్రబాబు ఆశీస్సులతో వర్మాస్ కావ్య ఫౌండేషన్ ద్వారా అన్న క్యాంటిన్ ఏర్పాటు చేశాం. టీడీపీ హయాంలో పేదలకు రూ.5కే పిఠాపురంలో భోజనం పెడుతున్నాం.

దౌర్జన్యం

## టీడీపీ కార్యకర్తలకు వైసీపీ నేతలు నరకం చూపిస్తున్నారు

టీడీపీ సానుభూతిపరులు, కార్యకర్తలకు వైసీపీ నేతలు రోజురోజుకూ నరకం చూపి స్తున్నారు. పెద్దాపురం మండలం వాలు తిమ్మాపురంలో ఆ పార్టీ సానుభూతిపరుడు బత్తి నానిబాబుపై అధికారులు తమ ప్రతాపాన్ని చూపారు. స్థానిక వైసీపీ నేతల ప్రోద్బలంతో అధి కారులు, పోలీసులు బలవం తంగా క్లీనిక్‌ను ఎక్స్‌కవేటర్ సహాయంతో తొలగించారు. దీంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. కూల్చివేతపై బాధి తుడు ఆవేదన వ్యక్తం చేశాడు.

చైతన్యరథం

బీసీలకు అండగా నిలిచింది.. జయహో బీసీ అని మొట్టమొదటిగా నినదించింది.. జయహో బీసీ నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లింది తెలుగుదేశం పార్టీ..

- కొల్లు రవీంద్ర, మాజీ మంత్రి



https://www.telugudesam.org/

## సంక్షిప్తం

స్పందన

### పెడనలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి

ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని ప్రారంభించేందుకు తెలుగుదేశం పార్టీ పెడన ఇంచార్జ్ శ్రీ కాగిత కృష్ణప్రసాద్ శుక్రవారం గూడూరు మండలం పోలవరం గ్రామంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ప్రజల నుంచి మంచి స్పందన లభించింది. తమ సమస్యలను వివరించారు. పెద్ద ఎత్తున టీడీపీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు ఘన స్వాగతం పలికారు.

డిమాండ్

### మూడున్నరేళ్లలో రాష్ట్రం నాశనం: కోవెలమూడి

జగన్ మూడున్నరేళ్ల పాలనలో రాష్ట్రం అన్ని విధాలుగా సర్వనాశనమైందని, రాష్ట్రాభివృద్ధి ఒక్క టీడీపీతోనే సాధ్యమని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జ్ కోవెలమూడి రవీంద్ర వ్యాఖ్యానించారు. శు క్రవారం టీడీపీ నేతలు, కార్యకర్తలతో రాష్ట్రానికి ఇదేం ఖర్మ అంటూ ఆందోళన వ్యక్తం చేశారు. గుంటూరు నగరంలోని అమరావతి రోడ్డు, వేలంగిని నగర్ తదితర ప్రాంతాల్లో పర్యటించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

మండిపాటు

### అక్రమ తవ్వకాలతో పర్యవరణాన్ని నాశనం చేస్తున్నారు

ఇసుక అక్రమ తవ్వకాలతో పర్యవరణాన్ని నాశనం చేస్తున్నారని జనసేన జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు మండిపడ్డారు. జిల్లాలోని కొల్లిపర మండలం బొమ్మువానిపాలెంలో ఇసుక రీచ్‌లను జనసేన నేతలు సందర్శించారు. జేపీ కంపెనీ చేసే ఇసుక అక్రమ తవ్వకాలు ఆపాని నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా గాదె మాట్లాడుతూ.. ప్రజలు తిరిగే రోడ్లు వేయడం లేదని... ఇసుక రవాణా కోసం మాత్రం నదిగర్భంలో రోడ్లు వేస్తున్నారని విమర్శించారు.

# పీఎఫ్ జమగాక టీచర్ల ఇక్కట్లు.. ఐటీ శాఖ నుంచి నోటీసులు...

తప్పిదం

ఈ ఏడాది జనవరిలో ప్రభుత్వం ప్రకటించిన కొత్త పీఆర్సీని వ్యతిరేకిస్తూ ఉద్యోగ, ఉపాధ్యాయులు అందరూ సమ్మెలోకి వెళ్లిన సంగతి తెలిసిందే. జీతాల బిల్లులు పాస్ చేయాల్సిన ఖజానా అధికారులు కూడా సమ్మెబాట పట్టడంతో ఆ నెలలో ఉద్యోగులకు సంబంధించిన జీతాలను ప్రభుత్వమే నేరుగా ఉద్యోగి ఖాతాలోకి జమ చేసింది. దీంతో ఆనెలలో ఆదాయపన్ను, పీఎఫ్ వివరాలను సంబంధిత శాఖలకు పంపలేదు. దీంతో ఐటీశాఖ నుంచి నోటీసులు పంపి అందులో మీరు కట్టాల్సిన డ్యూ ఇంత అని స్పష్టంగా పేర్కొంటున్నారు. పీఎఫ్‌కు సంబంధించి డీడీఓలకు ఫోన్లు చేసి ఆనెలలో ఎంతమంది ఉద్యోగులకు పీఎఫ్ ఎంత మినహాయించారో వివరాలు సమర్పించలేదని, అందుకే ఈనెలలో పీఎఫ్ ఖాతాలను సర్దుబాటు చేయలేదని చెబుతున్నారు. మరోవైపు ఉద్యోగ విరమణ చేస్తున్న ఉద్యోగులకు జవనరి నెలలో సొమ్ములు సర్దుబాటు కాలేదని పీఎఫ్ క్లోజర్ పెట్టుకోవటానికి వీల్లేకుండా పోయింది. మొత్తంగా పదవి విరమణ ఉద్యోగులకు పీఎఫ్ క్లోజర్స్ పెట్టుకోవటానికి అవకాశం లేకుండా పోవటంతో వారు ఆందోళన చెందుతున్నారు.

డిమాండ్

### ఉపాధ్యాయుల భంగపాటు

ఈ సమస్యపై అధికారులు జోక్యం చేసుకోవాలని యూటీఎఫ్ నేత కళాధర్ డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులు విరమణ డబ్బులతో ఏదైనా కొనుక్కోవాలని ఆశపడి భంగపాటుకు గురవుతున్నారన్నారు.



LISTEN

'ఇదేం ఖర్మ రాష్ట్రానికి" కార్యక్రమంలో భాగంగా ఉమ్మడి గుంటూరు, ప్రకాశం జిల్లాల్లో టీడీపీ అధినేత చంద్రబాబు షెడ్యూల్ ఖరారైంది. ఈనెల 8,9 తేదీల్లో గుంటూరు జిల్లా, 10న ప్రకాశంలో పర్యటించనున్నారు.



LISTEN

దుగ్గిరాల మండలంలోని మోరంపూడిలో నిర్వహించిన 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమంలో నారా లోకేష్ పాల్గొన్నారు. అడుగడుగునా ప్రజా సమస్యలు తెలుసుకుంటూ ముందుకు సాగుతున్నారు.

ఇంటింటికి..

### 'ఇదేం ఖర్మ'లో సమస్యలు తెలుసుకున్న బచ్చుల

గన్నవరం నియోజకవర్గం బాపులపాడు మండలములో ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం జరిగింది. బాపులపాడు మండలం దంటగుంట్ల గ్రామం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో టీడీపీ ఎమ్మెల్సీ బచ్చుల అర్జునుడు పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా దంటగుంట్ల గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్ళి వారి సమస్యలను అడిగి తెలుసుకున్న టిడిపి ఇన్చార్జ్ బచ్చుల అర్జునుడు. ప్రభుత్వ పథకాలు అమలు సక్రమంగా జరుగుతుందా లేదా లబ్ధిదారులందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో దంటకుంట గ్రామంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు గడవలి సత్యనారాయణ ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు బాపులపాడు మండల అధ్యక్షులు దయ్యాల రాజేశ్వరరావు గారు రాష్ట్ర రైతు కార్యదర్శి గుండపనేని బుజ్జి గారు రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి మూల్పూరి కళ్యాణి గారు పార్టీ సీనియర్ నాయకులు చిరుమామిళ్ల సూర్యం క్లస్టర్ ఇంచార్జ్ మజ్జిగ నాగరాజు గారు పార్లమెంట్ రైతు ఉపాధ్యక్షుడు ముప్ప వెంకటేశ్వరరావు యూనిట్ ఇంచార్జ్ చలసాని శ్రీనివాసరావు గారు మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు చౌటుపల్ చిరంజీవి కొండపల్లి వెంకన్న రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

చైతన్యరథం

https://www.telugudesam.org/

'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' ద్వారా టీడీపీ కార్యకర్తలు. వైసీపీ ప్రజా వ్యతిరేక విధానాలు. రాష్ట్ర ప్రస్తుత పరిస్థితి జనాల్లోకి తీసుకెళ్లాలి. టీడీపీ గెలుపునకు పనిచేయాలి

- ముత్తుముల అశోక్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే



స్పందించండి

విజ్ఞాపన

## ఉపాధి హామీ పని దినాలు పెంచాలి

ఉపాధిహామీ పనిదినాలు ఏడాదికి 200 రోజులకు పెంచాలని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు తెలిపారు. కనిగిరి మండలంలోని చాకిరాలలోని పనిచేస్తున్న కూలీలను కలిసి వారి సమస్యలు తెలుసుకున్నారు. వ్యవసాయ కూలీల వలసల నివారణకు ఉపాధిహామీ పనిదినాలు ఏడాదికి 200 రోజులు పెంచాలన్నారు.

ఘోరం

## మూడేళ్ల పాలనలో అభివృద్ధి వెనక్కి వెళ్లింది

రాష్ట్రంలో యువతకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు పూర్తిగా తగ్గిపోయాయని బతుకు తెరువు కోసం పక్క రాష్ట్రాలకు వలసలు పోతున్నారని కందుకూరు టీడీపీ ఇంచార్జ్ ఇంటూరి నాగేశ్వర రావు అన్నారు. వైసీపీ కేవలం అరకొర సంక్షేమ కార్యక్రమాల వల్ల అభివృద్ధి జరగదని, ఆ విషయాన్ని విస్మరించి జగన్ పరిపాలన సాగిస్తున్నారన్నారు. ఈ మూడేళ్ల పాలనలో రాష్ట్ర అభివృద్ధి వెనక్కి వెళ్లిందన్నారు.

తెలుసుకోండి

## ఐక్య పోరుతో సమస్యలకు పరిష్కారం

దర్శి మండలం గుబ్బల సరళా దేవి భవన్ సీపీఐ కార్యాలయంలో ఆర్డబ్ల్యూఎస్ వర్కర్స్ కె. హనుమంతరావు ఆధ్వర్యంలో ఎమ్. రమేష్ బాబు ఏఐటీయూసీ సంఘంలో చేరారు. కార్మిక సమస్యలపై నిత్యం పోరాడుతూ కార్మికుల పక్షాన ఉండే సంఘం ఏఐటీయుసి అని కొనియాడారు. కార్మిక సమస్యలపై అందరూ ఐక్యంగా పోరాడితే సమస్యలు పరిష్కరించుకోవచ్చన్నారు. అనంతరం నూతన ఏఐటీయూసీ కమిటీ ఎన్నుకున్నారు.




సూళ్లూరుపేట నియోజకవర్గంలో తల్లంపాడు గ్రామంలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమం ప్రారంభిస్తున్న నెలవల సుబ్రహ్మణ్యం

# రాష్ట్రంలో అసమర్ధ వైసీపీ పాలనను సాగనంపాలి

అస్తవ్యస్తం

జగన్ పాలనలో రాష్ట్రం అస్తవ్యస్తంగా మారిందని మార్కాపురం మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అన్నారు. మండలంలోని అన్నవరం గ్రామంలో ఏర్పాటు చేసిన బూత్ కమిటీ సభ్యుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందని ఇప్పుడు టీడీపీ కార్యకర్తలు అలెర్ట్‌గా ఉండి ఓటర్లను రాబట్టేందుకు సైనికుడిలాగా పనిచేయాలని పిలుపునిచ్చారు. పాదయాత్రలో కల్లబొల్లి మాటలు చెప్పి అధికారం చేపట్టిన జగన్మోహన్ రెడ్డి మధ్యతరగతి ప్రజలపై నిత్యవసర వస్తువులతోపాటు అన్నిరకాల పన్నులు వేసి భారం మోపుతున్నారన్నారు.

పిలుపు

## పాలన ఎలా ఉందో చూడండి

సంక్షేమం మాటు ప్రభుత్వం జనాన్ని ఎలా మోసం చేస్తోందో తెలుకోవాలని నారాయణరెడ్డి కోరారు. రహదారులు మరమ్మతులు కూడా చేయని ప్రభుత్వం, అప్పులు మాత్రం విపరీతంగా చేస్తోందని ఆయన మండిపడ్డారు.

వైసీపీ ప్రభుత్వం అన్ని రంగాలలో విఫలమైందన్నారు. ఎన్నికల ముందు జాబ్ క్యాలెండర్ అంటూ నిరుద్యోగులను నమ్మించి నట్టేట ముంచారన్నారు. నిత్యావసర ధరలు పెంచి ప్రజా జీవనాన్ని అస్తవ్యస్తం చేశారన్నారు. నాసిరకం విత్తనాలు, పురుగుల మందులతో రైతులను అన్యాయం చేస్తున్నారన్నారు. పెరిగిన నిత్యవసర వస్తువుల ధరలు, లభం చని ఇసుక, పెరిగిన సిమెంటు, పెట్రోలు, డీజిల్, వంటగ్యాస్ ధరలు, ఇష్టానుసారంగా పెంచిన కరెంటు బిల్లులు, ఇంటి పన్నులు, బస్సు చార్జీలను పెంచడం పరిశీలిస్తే పరిశీలిస్తే వైసీపీ దుర్మార్గపు పాలనను అర్ధం చేసుకోవచ్చన్నారు.



వెంకటగిరి పట్టణం ఎస్ఆర్ఎల్ ఫంక్షన్ హాల్‌లో ఇదేం ఖర్మ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పరసా వెంకటరత్నం, మాజీ ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ తదితరులు

## చంద్రబాబుతోనే ఆంధ్రప్రదేశ్‌కు పూర్వ వైభవం

చంద్రబాబు నాయుడు తిరిగి ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రం బాగుపడుతుందని, టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గూడూరి ఎరిక్షన్‌బాబు పేర్కొన్నారు. రాష్ట్రానికి 'ఇదేం ఖర్మ' అంటూ ఆందోళన వ్యక్తం చేశారు. మండలంలోని పెద్దమంతనాల, కొర్రప్రోలు, నల్లగుంట్ల, ఎగువ చెర్లోపల్లి, చిలకచెర్ల గ్రామాల్లో మండల కన్వీనర్ ఏర్వ మల్లికార్జున రెడ్డి అధ్యక్షతన రాష్ట్రానికి ఇదేమి ఖర్మ కార్యక్రమాన్ని నిర్వ హించారు. ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వ వైఫల్యాలను వివరించారు. గ్రామంలో ఒక్క గంప మట్టి కూడా పోయ లేదన్నారు. సంక్షేమ పథకాలపై ఆరా తీశారు.

రాయలసీమ

చైతన్యరథం

https://www.telugudesam.org/

ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి దుర్మార్గ పాలనలో అవినీతి రాజ్యమేలుతోంది. సామాన్య ప్రజలు, మహిళలకు రక్షణ లేకుండా పోయింది. వైసీపీ పాలనకు వీడ్కోలు పలకాలి.

-కాలవ శ్రీనివాసులు, టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు



సంక్షిప్తం

అభిమానం

## మాజీ ఎమ్మెల్యే హేమతలకు సత్కారం

సత్యవేడు నియోజకవర్గం నారాయణవనం మండలం సత్యవేడు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్‌గా నియమితులైన మాజీ ఎంఎల్‌ఏ హేమలతను నారాయణవనం మండలంలో నియోజకవర్గం పరిశీలకులు మల్లిశెట్టి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడు భాస్కరన్ అధ్యక్షతన తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.

సమస్యలు


## లక్ష్మీపేటలో ఇదేంఖర్మకు సమస్యల వెల్లువ

మైదుకూరు నియోజకవర్గం చాపాడు మండలం లక్ష్మి పేట పంచాయతీ పరిధిలోని కేతవరం గ్రామంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని మైదుకూరు నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ పుట్టా సుధాకర్ యాదవ్ ఆదేశాల మేరకు ప్రారంభించి ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. ప్రభుత్వ పనితీరుపై మిస్డ్ కాల్‌తో సమస్యలను పార్టీ దృష్టికి తీసుకెళ్లారు. కార్యక్రమంలో పల్లవోలు సుధాకర్ రెడ్డి, పి ముని శేఖర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ముందుకు

## ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని మంత్రాలయం టీడీపీ ఇన్‌చార్జి తిక్కారెడ్డి అన్నారు. పెద్దక డబూరులోని ఎస్ఆర్‌కేఆర్ ఫామ్‌హౌస్‌లో టీడీపీ నాయకులు విస్తృత స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంతో ప్రజలు విసిగెత్తిపోయారన్నారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా టీడీపీ విజయం సాధించడం ఖాయమన్నారు. రాష్ట్రానికి ఇదేమి కర్మ కార్యక్రమాన్ని టీడీపీ నాయకులు, కార్యకర్తలు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.



LISTEN

ఆదోని మండలం దిబ్బనకల్లులో 'ఇదేం ఖర్మ-మన రాష్ట్రానికి ' కార్యక్రమం నిర్వహించారు. సభలో మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు మాట్లాడారు. రాష్ట్ర అభివృద్ధికి జగన్ వైరస్ అడ్డుపడుతోందన్నారు.

ఉత్సాహంగా..

## మైదుకూరులో ఇదేం ఖర్మకు విశేష స్పందన

మైదుకూరు నియోజకవర్గం మిట్టమానపల్లి పంచాయతీ పరిధిలోని మాచుగారిపల్లిలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని మైదుకూరు నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ పుట్టా సుధాకర్ యాదవ్ ఆదేశాల మేరకు ప్రారంభించి ప్రజల సమస్యలను టీడీపీ నాయకులు తెలుసుకున్నారు. కార్యక్రమంలో భీమయ్య, చిన్న వెంకటసుబ్బయ్య, ఇమామ్ భాష, మిట్టమానుపల్లెకు చెందిన ఓబులేసు, సాంబ నాగేశ్వరరావు, వీరభద్రుడు, నరసింహ, రమేష్, టీడీపీ నాయకులు కార్యకర్తలు గ్రామంలో ప్రతి ఇంటికి తిరిగి సమస్యలు తెలుసుకున్నారు.

# పరిటాల సునీత పాదయాత్రకు పోలీసు బ్రేక్.. భయం, అపోహలంటూ సాకులు

అనుమతి ఇచ్చేవరకు కదలం

17వ తేదీ నిర్ణయించిన పోలీసులు

రైతు కోసం తెలుగు దేశం పేరుతో మాజీ మంత్రి పరిటాల సునీత చేపట్టిన పాదయాత్రకు మరో సారి పోలీసులు అడ్డంకులు సృష్టించారు. పాదయాత్ర ఆరంభం నుంచే పలు కారణాలతో అడ్డపడుతూ వచ్చిన పోలీసులు శుక్రవారం జరగాల్సిన పాదయాత్రకు బ్రేక్‌లు వేశారు. శుక్రవారం చెన్నేకొత్తపల్లి మండలం ముష్టికోవెల నుంచి చెన్నేకొత్తపల్లి మండల కేంద్రం దాకా 15కిలోమీటర్ల మేర చేయాల్సిన పాదయాత్ర పోలీసుల అడ్డంకితో ఈనెల 17కు వాయిదా పడింది. గురువారం అనంతపురం నగరంలోని పరిటాల సునీత స్వగృహానికి సీకేపల్లి పోలీసులు చేరుకొని పాద యాత్రకు అనుమతి నిరాకరణకు కారణాలను వివరించారు. 2019 ఎన్నికల సమయంలో వైసీపీ నేతల పాదయాత్రలో జరిగిన ఘర్షణల కారణంగా చెబుతూ పాదయాత్రపై భయం, అపోహలు ఉన్నాయని, అలాగే ఇటీవల వైసీపీ, టీడీపీ నేతల మధ్య పరస్పర ఆరోపణ లతో సున్నిత వాతావరణం ఏర్పడిన కారణంగా పాద యాత్రకు అనుమతి ఇవ్వలేమని పోలీసులు చెప్పారు. మరోవైపు రాష్ట్రపతి, సీఎం తిరుపతి పర్యటన నేపథ్యంలో పోలీసులు వెళ్లారన్నారు.

అడ్డంకి

### అనుమతి ఎప్పుడో చెప్పండి

తమ పాదయాత్రకు ఎప్పుడు అనుమతిస్తారో స్పష్టమైన తేదీ చెప్పే వరకు వెనుకంజ వేసేదిలేదని ఆమె పోలీసులకు ఖరాఖండిగా చెప్పారు. దీంతో జిల్లా ఎస్పీ సూచనల మేరకు ఈనెల 17వతేదీ పాదయాత్ర చేసుకోవచ్చునని లిఖిత పూర్వకంగా హామీ ఇచ్చారు.



LISTEN

వాల్మీకిపురం మండలం చింతపర్తి గ్రామంలో ఇదేం ఖర్మ కార్యక్రమం పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న టీడీపీ నేతలు

చైతన్యరథం

https://www.telugudesam.org/

# రాష్ట్రీయం



వైసీపీ సర్కారు తీరు... 'రెడ్డొచ్చె... మొదలాయె' అనే సామె తను గుర్తుకు తెస్తోంది. గతంలో ఉన్న పథకాలను ఆపేయడంతో నిధులు వృథా. ఎవరికీ ప్రయోజనం కలగలేదు.

- నారా లోకేష్, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి




LISTEN

హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో అమరరాజా పరిశ్రమ స్థాపనకు సంబంధించి ఒప్పంద పత్రాలు మార్చుకుంటున్న కేటీఆర్, గల్లా జయదేవ్.

ఇలాగైతే... ఎలా?

## రాష్ట్రాన్ని వదిలిన మరో కంపెనీ, తెలంగాణకు వేల కోట్ల పెట్టుబడి

జగన్ సర్కార్ ఇబ్బందుల వల్ల రాష్ట్రం విడిచిన అమరరాజా బ్యాటరీ యూనిట్.. మరో రాష్ట్రానికి తరలిన భారీ పరిశ్రమ

ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి దెబ్బకి మరో కంపెనీ తరలివెళ్లిపోయింది. ఆంధ్రప్రదేశ్‌కి చెందిన అమరరాజా కంపెనీ తన కొత్త యూనిట్‌ను తెలంగాణలో పెట్టేందుకు ముందుకు వచ్చింది. చిత్తూరు జిల్లాకు చెందిన అమరరాజా కంపెనీ విద్యుత్ వాహనాలకు అవసరమయ్యే బ్యాటరీల యూనిట్‌ను తెలంగాణ రాష్ట్రంలో ఏర్పాటు చేయనుంది. దీనికి సంబంధించి తెలంగాణ ప్రభుత్వం అమరరాజా సంస్థతో హైదరాబాద్‌లో అవగాహన ఒప్పందం చేసుకుంది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి కేటీఆర్, అమరరాజా సంస్థ ఛైర్మన్, ఎండీ గల్లా జయదేవ్, ఇతర ఉన్నతాధికారులు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ.. "తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చిన అమరరాజా సంస్థకు శుభాకాంక్షలు. అమరరాజా 37ఏళ్లుగా సేవలందిస్తోంది. రాష్ట్రానికి వచ్చిన మరో భారీ పెట్టుబడి ఇది. ఇచ్చిన హామీ మేరకు పెట్టుబడులకు అమరరాజా ముందుకొచ్చింది. సుమారు రూ.9,500 కోట్ల పెట్టుబడులు పెట్టడం గొప్ప విషయం. తెలంగాణలో మానవ వనరులు సమృద్ధిగా ఉన్నాయి. పారిశ్రామిక వేత్తలకు అన్ని వసతులు కల్పిస్తున్నాం" అని కేటీఆర్ తెలిపారు. ఈవీ వాహనాల విషయంలో తెలంగాణ ప్రభుత్వ విధానాలు అనుకూలంగా ఉన్నాయని, తెలంగాణలో పెట్టుబడులు పెట్టి ఈ ప్రభుత్వంతో కలిసి పనిచేయడం ఎంతో సంతోషంగా ఉంది" అని జయదేవ్ అన్నారు. ఎన్నో వేల మందికి చిత్తూరు జిల్లాలో ఉపాధి కల్పిస్తున్న అమరరాజా కంపెనీకి ఇటీవలి కాలంలో జగన్ ప్రభుత్వం అనేక ఇబ్బందులు కలిగించిన విషయం తెలిసిందే. వేల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి తెస్తానని జగన్ అధికారంలోకి వచ్చిన కొత్తలో తరచూ ప్రకటించేవారు. ఆ మాటలు ప్రకటనలే పరిమితమయ్యాయి.

సినిమా కష్టమే

## కేంద్రం చర్యలతో కళారంగం నిర్వీర్యం?

రాజ్యాంగ సంస్థలను నిర్వీర్యం చేస్తున్న కేంద్ర ప్రభుత్వం కళా రంగాన్ని కూడా వదిలిపెట్టలేదు. ఫిలిం డివిజన్, నేషనల్ ఫిలిం ఆర్కైవ్‌లతో పాటు ఫిలిం ఫెస్టివల్ డైరెక్టరేట్, చిల్డ్రన్ ఫిలిం సొసైటీ ఆఫ్ ఇండియాల ఉనికిని దెబ్బ తీస్తూ నేషనల్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్‌లో వాటిని విలీనం చేసింది. చిత్రకళా సంస్థల గొంతు కోయవద్దంటూ 900 మంది ప్రముఖులు చేసిన విజ్ఞప్తినీ మోదీ ప్రభుత్వం పట్టించుకోలేదు. జయా బచ్చన్, డానీ, అదూర్ గోపాల కృష్ణన్, డేవిడ్ ధావన్, ఓంపురి, నసీరుద్దీన్ షా, షబానా అజ్మీ, మిథున్ చక్రవర్తి, శత్రుఘ్న సిన్హా, గిరీష్ కాసరవెల్లి, రాజ్ కుమార్ హిరాణీ, రాజ్‌కుమార్ రావ్ తదితర ఉత్తమ కళాకారులను రూపుదిద్దిన నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామాపై కత్తి వేళ్లాడుతోంది.

వామ్మో...

## అనూహ్యంగా పెరిగిన బంగారం

బంగారం వినియోగదారులకు షాక్. వరుసగా మూడో రోజు మార్కెట్‌లో బంగారం ధరలు పెరిగాయి. మూడ్రోజులుగా తగ్గుముఖం పట్టిన గోల్డ్ రేట్ ఇప్పుడు ఒక్కసారిగా పెరగడం మొదలైంది. బుధవారం నుంచి నేటి వరకు వరుసగా పెరుగుతూ వస్తూనే ఉంది. శుక్రవారం ఏకంగా.. రూ.200 పెరగడం ఆశ్చర్యానికి గురి చేస్తోంది. న్యూఢిల్లీలో కూడా 10 గ్రాముల 22 క్యారెట్ల గోల్డ్ ధర రూ. 48,800గా కొనసాగుతుంది.



సిగ్గుచేటు

## విద్యుత్ బిల్లులు చెల్లించొద్దు: వైవీబీ

సర్పంచ్‌ల సమరశంఖారావాన్ని పోలీసులు అడ్డుకోవడం సిగ్గుచేటని సర్పంచ్‌ల సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు వైవీబీ రాజేంద్ర ప్రసాద్ విమర్శించారు. సర్పంచ్ల డిమాండ్ల శ్వేతపత్రం విడుదల చేయాలని ఆయన కోరారు. సర్పంచ్‌గానే కాక స్వామివారి మీద నమ్మకం ఉన్న భక్తుడిగా తిరుమల వెళ్లకుండా అడ్డుకోవడం దారుణమని ఆయన పేర్కొన్నారు. సర్పంచ్‌లెవరూ గ్రామపంచాయతీల విద్యుత్ బిల్లులు, క్లాప్ మిత్రల వేతనాలు చెల్లించవద్దని ఆయన పిలుపునిచ్చారు. వానపల్లి లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## సభల నుంచి జనాలు పారిపోకుండా ఇదో అద్భుత ప్లాన్

నీ సభల నుంచి జనం పారిపోకుండా ఉండటానికి నా దగ్గర ఒక సూపర్ ప్లాన్ ఉందన్నాయ్. వీలైతే యూజ్ చేస్కో.. ఏంటది అంటావా... నువ్వు సుత్తివీరభద్రరావు నటించిన సినిమా 'వివాహ భోజనంబు' చూశావా. అందులో సుత్తి వీరభద్రరావు బ్రహ్మానందాన్ని తల బయటకు కనిపించేలా గొయ్యి తీసి పూడుస్తాడు. అలా... నీ సభలకు బయట కందకాలు తవ్వించే బదులు, ప్రాంగంలోనే గోతులు తీయించి తల వరకు మాత్రమే బయటకు కనిపించేలా జనాన్ని పూడిపిస్తే నా సామిరంగా ఎలా పారిపోతారో చూద్దాం...



LISTEN

వివాహ భోజనంబు చిత్రంలో సుత్తి వీరభద్రరావు, బ్రహ్మానందంల హాస్య సన్నివేశం

# సంపాదకీయం

పార్టీ పాటలు

https://www.telugudesam.org/

ఆ సంవత్సరం ఈ రోజు

**1985**



తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో తెలుగు భాషాభివృద్ధి కోసం పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ఏర్పాటైంది.

వసంతాల 40 తెలుగుదేశం

# చైతన్యరథం

శనివారం, 3 డిసెంబర్ 2022




పుట్టినరోజు

ఎన్ టి రామారావు



1983లో ఎన్నికల ప్రచారంలో భాగంగా భారీగా తరలి వచ్చిన ప్రజలకు చైతన్య రథంపై నుంచి అభివాదం చేస్తున్న తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు ఎన్టీ రామారావు..

## నాలుకలేని మాటలు

తనకు పత్రికలు లేవు. చానెళ్లు లేవు అని ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి గారు వాపోయారు. అందుకే తాను ప్రజలకు చేస్తున్న మేళ్లన్నీ ప్రజలకు తెలియకుండాపోతున్నాయని బాధపడ్డారు. ముఖ్యమంత్రి పదవిలో ఉన్న వ్యక్తి ఇంత సునాయాసంగా అబద్ధాలు చెబుతారని బహుశా గతంలో ఎవరూ ఊహించి ఉండరు. తండ్రి అధికారాన్ని అడ్డం పెట్టుకొని అక్రమంగా సంపాదించిన వేలాది కోట్ల ధనంతో ఆయన సొంత మీడియా వ్యవస్థని స్థాపించుకున్నారు. సాక్షి పత్రిక, టీవి చానెల్ సాయంతో తన రాజకీయ ప్రత్యర్థుల మీద నిత్యమూ బురదచల్లడం, తన రాజకీయ పబ్బం గడుపుకోవడం అందరూ చూస్తున్నదే. తన సొంత మీడియా చాలదన్నట్టు, తెలుగులో కొన్ని న్యూస్ చానెళ్లలో కూడా తమ వారిచేత పెట్టుబడులు పెట్టించి, వాటిలో ప్రతిపక్షాల మీద దాడిచేయడమూ తెలియని విషయం కాదు. రాష్ట్ర స్థాయిలోనే కాదు, జాతీయ స్థాయిలో కూడా మీడియాని ప్రభావితం చేయటానికి ప్రత్యేకంగా సలహాదారుల్ని పెట్టుకున్నారు. ప్రకటనల ఆశ చూపి, పలు మీడియా సంస్థల్ని లోబరుచుకున్నారు. తన సొంత మీడియాకి అడ్డగోలుగా ప్రకటనలు ఇచ్చుకోవడమేగాక, తనకు, తన ప్రభుత్వానికి భజన చేసేవారికి, తాను చేస్తున్న అరాచకాలను, అక్రమాలను వెలుగులోకి రాకుండా తోడ్పడుతున్నవారికి కూడా బాగానే ప్రభుత్వ సొమ్మును ముట్టజెప్పుతున్నారు. ఆయనకి ఇష్టం లేని తెలుగు న్యూస్ చానెళ్లని అనధికారికంగా ఆంధ్రప్రదేశ్ నుంచి బహిష్కరించిన ఘనత కూడా వైసిపి ప్రభుత్వానిదే. మీడియాలో వ్యతిరేకంగా వార్తలు వస్తే, వాటి మీద ఆయా శాఖల స్థాయిలోనే కోర్టులో కేసులు పెట్టేందుకు వీలు కల్పించిన ప్రభుత్వం కూడా జగన్ మోహన్ రెడ్డిదే.

## క్రీడారంగాన్నీ వదలరా?

ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ (ఏసీఏ) ని అధికార పార్టీ ఎంపి వి విజయసాయిరెడ్డి ఆక్రమించుకున్నారు. నూతన అధ్యక్ష, కార్యదర్శులుగా ఆయన అల్లుళ్లని నిలబెట్టి, గెలిపించుకున్నారు. అధ్యక్షుడిగా ఎన్నికైన శరత్ చంద్రారెడ్డి లిక్కర్ కుంభకోణంలో నిందితుడు. ప్రస్తుతం ఢిల్లీ జైల్లో ఉన్నారు. ఆయన ఎన్నిక మీద దాఖలైన పిటీషన్ ని విచారించిన రాష్ట్ర హైకోర్టు ఏసిఏ ఎన్నికల ఫలితాలను నిలువరిస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. రాష్ట్రంలో ఏ రంగమూ వైసిపి బారిని పడకుండా తప్పించుకోలేని పరిస్థితి ఏర్పడింది.

## పార్లమెంట్‌లో ఈ పలుకులు నిషిద్ధమే...




ఎస్.ఎస్.ప్రసాద్

చట్టసభల ఔన్నత్యాన్ని కాపాడేందుకు పార్లమెంట్ సంచలన నిర్ణయం తీసుకుంది. తరచూ వినియోగించే పదాలలో అభ్యంతరకరమైన వాటిని అన్ పార్లమెంటరీ పదాలుగా ప్రకటించింది. ఈనెల 18 నుంచి ప్రారంభం కానున్న పార్లమెంట్ సమావేశాలను పురస్కరించుకుని లోక్‌సభ సచివాలయం అన్ పార్లమెంటరీ పదాల జాబితాతో కూడిన ఓ బుక్‌లెట్ విడుదల చేసింది. అందులో తరచూ వినియోగించే వ్యవహారిక పదాలు కూడా ఉన్నాయని పలువురు పార్లమెంట్ సభ్యులు పెదవి విరుస్తునారు. లోకసభ విడుదల చేసిన బుక్‌లెట్ గ్యాగ్ ఆర్డర్‌ను



తలపిస్తోందని, పలువురు ఆరోపిస్తున్నారు. వర్తమాన రాజకీయాల్లో దేశ వ్యాప్తంగా మారుమోగుతున్న పదం అవినీతి. చట్టసభల్లోనూ అవినీతిపై పరస్పర ఆరోపణలు చేసుకోవడం పరిపాటీగా మారింది. అయితే ఇకమీదట 'అవినీతి' అన్న పదం అన్ పార్లమెంటరీ అని లోక్‌సభ సచివాలయం స్పష్టం చేసింది. ఇకనుంచి పార్లమెంట్‌లో ఆ పదాన్ని వాడితే దానిని రికార్డుల నుంచి తొలగిస్తారు. ఇప్పటివరకు అవినీతి కారణంగా ప్రభుత్వాలు సైతం కూలిపోయిన సంఘటనలు ఉన్నాయి. ఎంతో మంది నాయకులు పదవులు కోల్పోయారు. వారితో పాటు ఉన్నత స్థాయిలో వున్న ప్రభుత్వ అధికారులు సైతం అవినీతి కారణంగా శిక్షలు అనుభవించిన సంఘటనలున్నాయి. అదే క్రమంలో మరికొన్ని పదాలను అన్ పార్లమెంటరీగా లోక్‌సభ సచివాలయం ప్రకటించింది. డ్రామా(నాటకం), హిపోక్రసీ(వంచన), బిట్రేడ్ (ద్రోహం చేయడం), ఎబ్యూజ్డ్ (దుర్భాషలాడటం), సిగ్గుమాలినతనం, స్నూప్ గేట్, బాల్ బుద్ధి(అల్పబుద్ధి), జుమ్లా జీవి(బూటకపు హామీదారుడు) వంటి పదాలను ఇకమీదట పార్లమెంట్‌లో ఉపయోగించకూడదు అని ఆ బుక్‌లెట్‌లో స్పష్టంగా పేర్కొన్నారు. శకుని, ద్రోహి, వినాశకారి, ఖలిస్థానీ, చీటర్, నికమ్మా (దద్దమ్మ), బెహ్రీసర్కార్(చెవిటి ప్రభుత్వం), అనార్కిస్ట్ (అరాచకవాది), రక్తపాతం, డాంకీ(గాడిద) వంటి పదాలను అన్ పార్లమెంటరీగా లోక్‌సభ ప్రకటించింది.

WATCH

LISTEN

https://www.telugudesam.org/



జగన్ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైంది. మధ్య తరగతి ప్రజలపై నిత్యావసర వస్తువులతో పాటు అన్ని పన్నులు వేసి మోయలేని భారాన్ని మోపుతున్నారు. రాబోయే ప్రభుత్వం టీడీపీదే. - కందుల నారాయణరెడ్డి, మాజీ ఎమ్మెల్యే

## ఏమన్నారంటే



### 'జయహో బీసీ' పేరుతో సభ పెట్టడం సిగ్గుచేటు: కొల్లు రవీంద్ర

రాష్ట్రంలోని బీసీలంతా జగన్ పాలనలో మాకు ఇదేం ఖర్మరా అని బోరుమంటున్నారు. బీసీల కోసం సభలు పెడుతున్న ప్రభుత్వం.. బీసీలకు చేసిందేమీ లేక, చెప్పుకోవడానికీ ఏమీ లేక చివరికి తెలుగుదేశం పార్టీ బీసీ నినాదమైన 'జయహోబీసీ'తోనే సభ పెడుతుండడం సిగ్గుచేటని మాజీ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. బీసీలను సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా ప్రోత్సహించింది, అండగా నిలిచింది తెలుగుదేశంపార్టీనే అన్నారు. మూడున్నరేళ్ల కాలంలో బీసీలకు జగన్ ఏం చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. బీసీల హత్యతోనే జగన్ కుటుంబం రాజకీయంగా ఎదిగారని ధ్వజమెత్తారు.



### నిజాయితీ ఉంటే నిందితులను అప్పజెప్పాలి: పట్టాభి

సంకల్ప సిద్ధి స్కామ్‌లో తన పాత్ర లేదంటున్న వంశీకి నీతి,నిజాయితీ ఉంటే తన ఇద్దరు అనుచరులను పోలీసులకు సరెండర్ చేయాలని టీడీపీ జాతీయ అధికార ప్రతినిధ పట్టాభిరామ్ అన్నారు. రాష్ట్రంలోనే సంచలనంగా మారిన సంకల్పసిద్ధి స్కామ్‌కు సంబంధించిన వాస్తవాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తుండటంతో వంశీ వెన్నులో వణుకు మొదలైందన్నారు. వంశీ తాటాకు చప్పుళ్లకు టీడీపీ భయపడేది లేదన్నారు. ఈ స్కామ్‌కు సంబంధించి అదుపులోకి తీసుకున్న వారి కాల్ డేటాను తక్షణమే బయటపెట్టాలని డిమాండ్ చేశారు. అదుపులోకి తీసుకున్న వారి ఆస్తుల వివరాలు బయటపెట్టాలని ఆయన కోరారు.




### జగన్ క్యాబినెట్ అంతా క్రిమినల్సే: బీటీ నాయుడు


జగన్ కేబినెట్ అంతా క్రిమినల్స్ అని ఎమ్మెల్సీ బీటీ నాయుడు ఆరోపించారు. మంత్రి గుమ్మనూరు జయరాం భూ బకాసురుడిలా మారాడనే విషయం సాక్ష్యాధారాలతో సహా బట్టబయలైనా మంత్రి పదవికి రాజీనామా చేయకుండా నీతులు చెప్పడం సిగ్గుచేటు. ఏడాదికి వ్యవసాయం ద్వారా అధికారికంగా వస్తున్న రూ.52లక్షలతో భూములు కొన్నానని చెబుతున్న జయరాం తన ఎన్నికల అఫిడవిట్ లో చూపించిన ఆదాయం ఎంత? మొత్తం కుటుంబ ఆదాయం ఏడాదికి సగటున రూ.3 లక్షలు అని చెప్పిన విషయం వాస్తవం కాదా? అని ప్రశ్నించారు. మంత్రి జయరాంపై సమగ్ర విచారణ జరపాలన్నారు.



### టీడీపీ నినాదానికి రంగులు వేయడం హాస్యాస్పదం: విజయ్

టీడీపీ నినాదమైన 'జయహోబీసీ' పేరుకు వైసీపీ రంగులు వేయడం హాస్యాస్పదమని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ అన్నారు. బీసీల సభకి విజయసాయిరెడ్డిని ముందు పెట్టడం వైసీపీ ఫ్యూడల్ విధానానికి పరాకాష్ట. వైవీ సుబ్బారెడ్డి మంత్రి వేణుతో మోకాళ్ళ మీద దణ్ణం పెట్టించుకుని బీసీల ఆత్మగౌరవాన్ని దెబ్బ తీశారు. బీసీలు ప్రశ్నించకూడదని అక్రమ కేసులు పెట్టి రాజకీయ కక్ష సాధిస్తున్నారు. బీసీలకి ఒక బ్రాండ్ ఇచ్చింది తెలుగుదేశంపార్టీ . చంద్రబాబు నాయుడు గారి దార్శనికత వల్ల నేడు ఎందరో యువకులు ఐటీ ఉద్యోగస్తులుగా ఉన్నారు. ఉన్నత చదువులు చదువుకుని ప్రపంచమంతా రాణిస్తున్నారన్నారు.

## ఇదేం ఖర్మ



LISTEN

విజయవాడ నైనవరం ఫ్లైఓవర్‌పై మొలిచిన చెట్లు... పాలకుల నిర్లక్ష్యం వల్లే ఈ దుస్థితి అని ప్రజలు వాపోతున్నారు.



LISTEN

అనంతపురం మండలం కాట్నే కాలువ గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారి అధ్వానంగా మారింది. అడుగుకో గుంతతో ప్రమాదాలు జరుగుతున్నాయి.

# ప్రమాదకరంగా రాష్ట్ర రహదారులు

ఆవేదన



రాష్ట్రంలోని రహదారులు ప్రమాదకరంగా మారాయి. చిన్నపాటి వర్షానికే రహదారులు పూర్తిగా కాలువలను తలపిస్తున్నాయి. అనేక ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. సోమవారం కైకలూరు నుండి కోరుకొల్లు వెళ్లే రహదారి పూర్తిగా దెబ్బతినడంతో ఆటోలో ప్రయాణిస్తున్న ఓ మహిళ ఇబ్బంది పడటం గమనించిన జయమంగళ వెంకటరమణ ఆమెకు సాయం అందించారు. చిన్న వర్షానికే రహదారులు పూర్తిగా కాలువలను తలపిస్తున్నాయని, వెంటనే రోడ్ల మర్మత్తులు చేపట్టాలని స్థానికులు డిమాండ్ చేశారు. గత మూడున్నరేళ్లగా అస్తవ్యస్తంగా ఉన్న రోడ్లపై ప్రయాణించాలంటే జనం అనేక అవస్థలు పడుతున్నారని, చిన్న వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. రోడ్ల దుస్థితిపై అధికారుకుల ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదని వాపోయారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని వెంటనే రహదారుల నిర్మాణం చేపట్టాలని, లేదంటే రాబోయే రోజుల్లో పెద్దఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు.



చైతన్యరథం
https://www.telugudesam.org/

బే ఆకు సాగులో మంచి దిగుబడులు పొందాలంటే సేంద్రియాలతో నిండిన పొడినేల అనుకూలంగా ఉంటాయి. నారు వేయడానికి ముందు పొలంలోని మట్టిని ఆరబెట్టాలి.
– సత్యనారాయణ, రైతు



# బే ఆకు సాగుతో లాభాలు భేష్!
## తక్కువ పెట్టుబడి.. ఎక్కువ ఆదాయం...

సంప్రదాయ పంటలనే కాకుండా మార్కెట్లో డిమాండ్‌ను బట్టి పంటలను సాగుచేస్తే ఎక్కువ ఆదాయం పొందవచ్చు. ఈ క్రమంలోనే రైతులు ప్రధానంగా తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు పొందేవాటిని సాగు చేయాలి. ఈ కోవకు చెందిదే 'బిర్యాని ఆకు' (బే ఆకు). ఈ మొక్కను పొలంలో ఒకసారి నాటితే సరిపోతుంది. ప్రస్తుతం ఈ పంటకు మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉంది. మిగతా పంటలతో పోల్చుకుంటే ఈ సాగు చేయడం సులభం. బే ఆకు పొడి, మసాలా దినుసులు మార్కెట్లో ఎక్కువ ధరలకు లభిస్తున్నాయి. బిర్యాని ఆకు సాగుతో దిగుబడులు పొందవచ్చు. రైతు మంచి మొక్కను ఒక్కసారి చేనులో నాటితే కనీసం 20 నుంచి 30 ఏళ్ల వరకు దిగుబడినిస్తుంది. ఎకరా పొలంలో 50 మొక్కలు నాటుకుంటే.. దాని ఆకుల నుంచి ప్రతీ సంవత్సరం రూ.1.50-2.50 లక్షల వరకు ఆదాయం పొందొచ్చు.





పశుపోషణ

## మూగ జీవాలకు మూతిపుండు గండం!

మూతిపుండు వ్యాధి జీవాలను ఎక్కువగా ఇబ్బంది పెడుతుంది. 'పారాపాక్స్ వైరస్'తో ఈ వ్యాధి సోకుతుంది. ఈ సూక్ష్మజీవులు చర్మపు పొక్కుల్లో నివాసం ఉంటాయి. జీవాల పెదవులపైనా, నోటిలో గాయాలైనప్పుడు శరీరంలోకి ప్రవేశిస్తాయి.

వ్యాధి లక్షణాలు : వ్యాధికి గురైన జీవాల పెదాలు, ముఖంపైన పొక్కులు కనిపిస్తాయి. వ్యాధి ముదిరేకొద్దీ.. పొక్కులు పెదవులంతా వ్యాపిస్తాయి. ఫలితంగా జీవాలు మేత తీసుకోవడానికి ఇబ్బంది పడతాయి. నాలుగు నుంచి ఐదు నెలల గొర్రెలు, మేక పిల్లలు ఈ వ్యాధికి ఎక్కువగా గురవుతుంటాయి. పెద్దజీవాల్లో వ్యాధి అంతగా వ్యాపించదు.

చికిత్స : ముందుగా జీవాల నోటిపై ఏర్పడ్డ పుండ్లను పర్మాంగనేట్ ద్రావణంతో శుభ్రం చేయాలి. పశు వైద్యుడిని సంప్రదించి. యాంటీబయోటిక్ మందులను వాడాలి. వ్యాధికి గురైన జీవాలకు తేలికగా అరిగే గంజిని తాగించాలి.

హెల్ప్‌డెస్క్

వేణు, వ్యవసాయ నిపుణులు

## చలికాలంలో ఉల్లిసాగు.. జాగ్రత్తలు!



ఉల్లిగడ్డలు ఎక్కువ మంచును తట్టుకోలేవు. మొక్కల పెరుగుదలకు 15 నుంచి 21 డిగ్రీల సెంటిగ్రేడ్, ఉల్లిగడ్డలు పెరగడానికి 20 – 25 డిగ్రీల సెంటిగ్రేడ్ ఉష్ణోగ్రతలు అనుకూలంగా ఉంటాయి. నీరు నిలువని సారవంతమైన నేలల్లో దిగుబడి ఎక్కువగా ఉంటుంది. ఉదజని సూచిక 6-7.5 మధ్య ఉండే నేలలు అనుకూలం. ఇక రకాల విషయానికి వస్తే.. బళ్లారి రెడ్, రాంపూర్ రెడ్, నాసిక్ రెడ్, పూసారెడ్, అర్క నికేతన్, అర్క కల్యాణ్, అర్క ప్రగతి, అర్క ఫౌండ్ లైట్ రెడ్, అగ్రీ ఫౌండ్ డార్క్ రెడ్ రకాలను సాగుచేసుకోవచ్చు.



పంట ధరలు

| | |
|---|---|
| ఉల్లిపాయలు | 25 |
| టమోటా | 35 |
| పచ్చిమిరపకాయలు | 40 |
| బీట్‌రూట్ | 70 |
| క్యారెట్ | 80 |
| బంగాళాదుంప | 50 |
| క్యాబేజీ | 35 |
| అల్లం | 80 |
| వంకాయలు | 40 |
| దోసకాయ | 30 |
| వెల్లుల్లి | 90 |

## పొలంలో 'ఓరబాంకి' నివారణ చర్యలు

పొలంలో ఓరబాంకి నివారణ చర్యలను రైతులు తప్పక చేపట్టాలి. కిందటి పంటలో జొన్న, పత్తి, శనగ, నువ్వులు వంటి పంటలను సాగు చేయడం ద్వారా ఓరబాంకి విత్తనాలు మొలకెత్తుతాయి. అవి మొలకెత్తితే మీరు పండించే ప్రధాన పంట విత్తనాలు సరిగా మొలకెత్తకుండా చేస్తాయి. వాటిని నివారించాలంటే అధిక ఎరువులు, రసాయనాలు చల్లడం, అధిక నీరు అందించడం ద్వారా అవి మరణించే అవకాశాలున్నాయి. మీరు ఆలస్యం చేస్తే మాత్రం ఆ మొక్కలు మరింత బలపడతాయి. అప్పుడు మీరు చేనులో గుంటుక, గొర్రు తోలించడం ద్వారా అవి తొలగిపోతాయి. దీని ద్వారా ఖర్చు పెరిగే అవకాశం ఉంది. ముందుగానే జాగ్రత్త తీసుకుంటే రైతులకు ఖర్చు తగ్గుతుంది. ప్రధాన పంట ఎదిగే దశలోనే మీరు సరైన యాజమాన్య పద్ధతులు చేపట్టాలి. లేదంటే అవి కలుపు మొక్కలుగా మారి, ప్రధాన పంటలపై ప్రభావం చూపుతాయి.



చైతన్యరథం
https://www.telugudesam.org/

హ్యాకింగ్‌ను చిన్న విషయంలా తీసుకోకూడదు. దీని వెనకాల కచ్చితంగా కుట్ర ఉంటుంది. సీఈఆర్‌టీతో పాటు ఎన్ఐఏ, పోలీసులు కూడా ఈ ఘటనపై పూర్తి స్థాయి విచారణ చేపడుతున్నారు. - రాజీవ్ చంద్రశేఖర్, కేంద్ర మంత్రి






# 16 నియోజకవర్గాలు.. 50 కిలోమీటర్లు గుజరాత్‌లో మోదీ భారీ రోడ్‌షో

గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా బీజేపీ వినూత్న ప్రచార వ్యూహంతో దూసుకెళ్తోంది. నేటితో తొలి విడత పోలింగ్ పూర్తి కావడంతో మలి విడత ఎన్నికలపై పూర్తిస్థాయి ఫోకస్‌ను పెట్టింది. హిందుత్వ ప్రయోగశాలగా పేర్కొనే గుజరాత్‌లో ప్రధాని నరేంద్ర మోదీ ఇమేజ్‌పైనే భారీ ఆశలు పెట్టుకున్న కమలదళం మెగా రోడ్‌షో చేపట్టింది. 16 నియోజకవర్గాలను కవర్ చేసేలా ఏకంగా 50 కి.మీల మేర ఈ రోడ్ షో నిర్వహించింది. ఈ వినూత్న కార్యక్రమంతో దేశంలోనే ఇంత సుదీర్ఘ రోడ్ షో నిర్వహించిన నేతగా మోదీ సరికొత్త రికార్డు సృష్టించారు. మోదీ-షా సొంత రాష్ట్రమైన గుజరాత్‌లో వరుసగా ఏడోసారి రికార్డు విజయం నమోదు చేసి తమ వ్యూహాలకు ఎదురులేదని చాటేందుకు సర్వశక్తుల్ని ధారపోస్తున్నారు కమలనాథులు. ఇందులో భాగంగా తమ సత్తా చాటేందుకు ప్రధాని నరేంద్ర మోదీతో ఏకంగా 50 కి.మీల మెగా రోడ్ షో నిర్వహిస్తున్నారు. గోద్రాలోని సబర్మతి ఎక్స్‌ప్రెస్‌లో అగ్నిప్రమాదం తర్వాత 2002లో అలర్లు చెలరేగిన ప్రాంతం నరోడాగామ్ నుంచి శుక్రవారం సాయంత్రం ప్రధాని నరేంద్ర మోదీ తన రోడ్‌షోను మొదలు పెట్టారు. అక్కడి నుంచి టక్కర్‌బాపానగర్, బాపునగర్, నికోల్, అమ్రైవాడి, మణినగర్, డానిలింబ్డా, జమాల్‌పూర్ ఖాడియా, ఎలిస్‌బ్రిడ్జ్, వెజల్‌పూర్, ఘట్లోడియా, నారన్‌పూర్, సబర్మతి తదితర నియోజకవర్గాల మీదుగా కొనసాగి గాంధీనగర్ సౌత్‌లో మెగా రోడ్‌షో ముగియనుంది. దాదాపు 3.5గంటల సమయం పడుతుంది.

అభినందన

## జేపీ నడ్డాకు చంద్రబాబు జన్మదిన శుభాకాంక్షలు

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాకు ట్విట్టర్ ద్వారా పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. 'జేపీ నడ్డాజీకి ఆయనకు మంచి ఆరోగ్యం, దీర్ఘాయువు ప్రసాదించాలని కోరుకుంటున్నా' అంటూ చంద్రబాబు ట్వీట్ చేశారు.



హర్షం

## వీరపండీశ్వర ఆలయ ఆస్తులు విడుదల

తమిళనాడు రాష్ట్రం దిండుగల్ జిల్లా తీండకల్ ప్రాంతంలోని వీరపండీశ్వర ఆలయానికి చెందిన సుమారు రూ.100 కోట్ల ఆస్తులు విడిపించినట్లు రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి పీకే శేఖర్‌బాబు తెలిపారు. వీర పండీశ్వర ఆలయానికి సొంతమైన సుమారు 180.98 ఎకరాల విలువ దాదాపు రూ.100 కోట్లుందని తెలిపారు.



నిఘా

## టెర్రరిస్ట్ హర్‌ప్రీత్ సింగ్ అరెస్టు

మోస్ట్ వాంటెడ్ టెర్రరిస్ట్, లూథియానా కోర్టు బాంబు పేలుడు ప్రధాన కుట్రదారుడిని న్యూఢిల్లీలోని ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో అరెస్టు చేసినట్లు జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) అధికారి శుక్రవారం తెలిపారు.పంజాబ్‌లోని అమృత్‌సర్‌లో నివాసం ఉంటున్న హర్‌ప్రీత్ సింగ్ అలియాస్ హ్యాపీ ఢిల్లీ విమానాశ్రయానికి వచ్చిన కొద్దిసేపటికే అరెస్టు చేశారు.

విషాదం

## కరోనా కన్నీటికి నాలుగేళ్లు: లక్షలాది మంది బలి



కరోనా మహమ్మారి ప్రపంచవ్యాప్తంగా కోట్లాదిమందిని అనారోగ్యానికి గురిచేసింది. సుమారు 60 లక్షల మందిని పొట్టనపెట్టుకుంది. ప్రపంచాన్నే సంక్షోభంలోకి నెట్టింది. అంతటి తీవ్రదుష్ప్రభావాన్ని చూపిన ఈ సరిగ్గా మూడేళ్లక్రితం చైనాలోని వూహాన్‌లో వెలుగుచూసింది. కరోనాతో ప్రభావితమైన మొదటి వ్యక్తి అనారోగ్యానికి గురయ్యి డిసెంబర్ 1, 2022తో మూడేళ్లు పూర్తయ్యి నాలుగవ ఏడాదిలోకి ప్రవేశించినట్టయ్యింది. డిసెంబర్ 2019 ఆరంభంలోనే వూహాన్‌లో చాలామందికి వైరస్ వ్యాపించినా అప్పటికింకా వైరస్‌ను గుర్తించలేదు. వందలాది న్యూమోనియా కేసులకు కారణం ఏంటో తెలియక వైద్యులు గందరగోళానికి గురయ్యారు.

గుర్తుగా..

## పునీత్ జీవిత చరిత్ర పాఠ్యాంశంగా ప్రవేశపెట్టాలి

కర్ణాటక రత్న, పవర్‌స్టార్ పునీత్ రాజ్‌కుమార్ జీవితచరిత్రను పాఠ్యాంశంగా ప్రవేశపెట్టాలని ముఖ్యమంత్రి బసవరాజ బొమ్మైకు నగరంలోని భారతినగర్ రెసిడెంట్స్ ఫోరం విజ్ఞప్తిచేసింది. ఫోరం అధ్యక్షుడు ఎన్ఎస్ రవి ఈ మేరకు సిఎంకు లేఖరాశారు. పునీత్ వందలాది మంది నిరుపేద విద్యార్థులను, అనాథలను తన సొంత ఖర్చుతో చదివించి గొప్ప మానవతా మూర్తిగా నిలిచారన్నారు. పునీత్ తర్వాత ఆయన జీవిత చరిత్ర ద్వారా విద్యార్థులు స్ఫూర్తి పొందాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

చైతన్యరథం

https://www.telugudesam.org/



రష్యా వ్యతిరేక కూటమిలోకి భారత్‌ను లాగేందుకు నాటో ప్రయత్నిస్తోంది. రష్యాపై ఆధిపత్యం చెలాయించడానికి, ముప్పు తలపెట్టడానికి చైనా సమీపాన ఉద్రిక్తతలు పెంచింది.
- సెర్గీ లావ్రోవ్, రష్యా విదేశాంగ మంత్రి



LISTEN

ఉక్రెయిన్‌పై రష్యా చేస్తున్న యుద్ధాన్ని విరమించేలా ఇరుదేశాలతో చర్చిస్తున్నామని యూఎన్‌ఓలో భారత శాశ్వత ప్రతినిధి రుచిరా కాంబోజ్ స్పష్టం చేశారు. తమది శాంతిమంత్రమని పేర్కొన్నారు..

# భారత్‌ది శాంతిమంత్రం.. యుద్ధంపై ఇరుదేశాలతో చర్చిస్తున్నాం

రష్యా-ఉక్రెయిన్ వివాదంలో భారత్ ఇరుపక్షాలతో మాట్లాడుతోందని ఐక్యరాజ్యసమితి (యూఎన్‌ఓ)లో భారత శాశ్వత ప్రతినిధి రుచిరా కాంబోజ్ స్పష్టం చేశారు. యుద్ధంపై న్యూఢిల్లీ వైఖరి నిష్క్రియాత్మకంగా లేదన్నారు. డిసెంబరు భద్రతా మండలి అధ్యక్ష హోదాలో భారత్ శాంతి పక్షం వహించిందన్నారు. దౌత్యం, చర్చలను తీవ్రతరం చేయడం ద్వారా సమస్య పరిష్కారానికి పని చేస్తోందన్నారు. డిసెంబర్‌లో 15 దేశాల ఐరాస భద్రతా మండలి అధ్యక్ష పదవిని భారత్ చేపట్టింది. మాస్కోతో న్యూఢిల్లీ ముఖ్యమైన సంబంధాలను పంచుకుంటోందని, ఉక్రెయిన్‌లో జరిగిన సంఘర్షణలో మొదటి నుంచి స్థిరంగా ఉందని కాంబోజ్ నొక్కిచెప్పారు. భారత్‌ది శాంతిమంత్రమని పేర్కొన్నారు. ఉక్రెయిన్ యుద్ధ సమయంలో రష్యా పశ్చిమ దేశాలతో భారత్ సంబంధాలపై రష్యా విదేశాంగ మంత్రి సెర్గీ లావ్‌రోవ్ చేసిన వ్యాఖ్యలపై ఆమె స్పందించారు. ప్రధాని నరేంద్ర మోదీ, విదేశాంగ మంత్రి జైశంకర్ ఇరువైపులా మాట్లాడుతున్నారని పేర్కొన్నారు. భారత్ ఇరువైపులా మాట్లాడుతున్న కొద్ది దేశాల్లో ఉందని ధైర్యంగా చెప్పగలమన్నారు. ఇది యుద్ధ యుగం కాదని మోదీ చేసిన వ్యాఖ్య ప్రపంచ ఆమోదం పొందిందని తెలిపారు. జీ-20 డిక్లరేషన్‌లోకి భారత్ ప్రవేశించిందని ఆమె స్పష్టం చేశారు. భారత్ ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమన్నారు. 2500 ఏళ్ల నాటి ప్రజాస్వామ్య మూలాలు ఇక్కడ ఉన్నాయన్నారు. ఉక్రెయిన్‌కు 12 వైద్య సరుకులు పంపిందని, విద్యా సంస్థలను నిర్మించడానికి ఆర్థిక సాయం చేసిందని పేర్కొన్నారు.

ఒకే స్వరం..

## ఐరాసలో ఏకత్వానికి కృషి

ఐక్యరాజ్యసమితి సంస్థలో కౌన్సిల్‌కు అధ్యక్షత వహిస్తున్నప్పుడు భిన్న స్వరాలు తగ్గించడానికి అన్ని ప్రయత్నాలను భారత్ చేసిందని అక్కడి దేశ రాయబారి రుచిరా కాంబోజ్ తెలిపారు. యుఎన్‌ఎస్‌సీ సభ్యునిగా ఎన్నికైన రెండేళ్ల పదవీ కాలంలో భారతదేశం కౌన్సిల్‌కు అధ్యక్షత వహించడం 2021 ఆగస్టు తర్వాత రెండోసారని పేర్కొన్నారు. భద్రతా మండలి నెలవారీ ప్రెసిడెన్సీని భారతదేశం చేపట్టింది. కాంబోజ్ అధ్యక్షురాలి స్థానంలో కూర్చున్నారు.

## ఆ రెండూ మిత్ర దేశాలు

భారత్, ఇజ్రాయెల్ సహజ మిత్ర దేశాలని, ప్రజాస్వామ్య ఆదర్శాలకు నిబద్ధతతో ఐక్యంగా ఉన్నాయని ఇజ్రాయెల్ అధ్యక్షుడు ఐజాక్ హెర్జోగ్ చెప్పారు. ఇజ్రాయెల్ మ్యూజియంలో 'బాడీ ఆఫ్ ఫెయిత్, స్కల్ప్చర్ ఫ్రమ్ ది నేషనల్ మ్యూజియం ఆఫ్ ఇండియా' పేరుతో జరుగుతున్న సాంస్కృతిక కార్యక్రమ ప్రదర్శనను ఆయన ప్రారంభించారు. ఈ ఎగ్జిబిషన్ రెండు దేశాల మధ్య పెరుగుతున్న స్నేహానికి ఉప ఉత్పత్తి అని ఆయన పేర్కొన్నారు.



జాతివివక్షను ఎదుర్కోవడంలో దేశం పురోగతి సాధించినప్పటికీ, అక్కడక్కడా ఉండడం విచారకరమని బ్రిటన్ ప్రధాన మంత్రి రిషి సునాక్ పేర్కొన్నారు. క్వీన్ కన్సార్ట్ కెమిల్లా రిసెప్షన్‌లో బకింగ్‌హామ్ ప్యాలెస్ ఆంతరంగిక సభ్యుడి జాత్యహంకార వ్యాఖ్యలను తీవ్రంగా తీసుకుని, ఆయనతో రాజీనామా చేయించామని పేర్కొన్నారు.

చోరీ

## దక్షిణాఫ్రికా అధ్యక్షుడు సిరిల్‌కు అభిశంసన ముప్పు

తన గేమ్‌ఫామ్‌లోని ఫర్నిచర్‌లో దాచిపెట్టిన మిలియన్ డాలర్లను దొంగిలించారనే ఆరోపణలపై దక్షిణాఫ్రికా అధ్యక్షుడు సిరిల్ రమాఫోసా అభిశంసన ముప్పు ఎదుర్కొంటున్నారు. అవినీతి కార్యకలాపాల నిరోధక చట్టాన్ని ఉల్లంఘించినట్టు ఆధారాలున్నాయని రిటైర్డ్ చీఫ్ జస్టిస్ ప్యానెల్ తెలిపింది.



క్రూరుడు

## కుమారుడిని హింసించిన బిన్ లాడెన్

తాను కూడా తన తండ్రి బాధితుడనేనని హత్యకు గురైన అల్-ఖైదా చీఫ్ ఒసామా బిన్ లాడెన్ నాలుగో కుమారుడు ఒమర్ పేర్కొన్నాడు. ఆఫ్ఘనిస్థాన్‌లో చిన్నతనంలో తుపాకీలతో కాల్చి, తన కుక్కలను ఉపయోగించి రసాయనిక పరీక్షలు చేయించాడని పేర్కొన్నాడు. ఖతార్ పర్యటనలో ఉన్నప్పుడు 'ది సన్' వార్తాపత్రికకు ఒమర్ ఇంటర్వ్యూ ఇచ్చారు. ప్రస్తుతం తన భార్య జైనాతో ఫ్రాన్స్‌లోని నార్మాండీలో ఉంటున్నానని ఆయన పేర్కొన్నాడు.

చైతన్యరథం

https://www.telugudesam.org/



"అఖండ-2' సినిమా తప్పకుండా ఉంటుంది. ఆ సినిమాకు సంబంధించిన సబ్జెక్ట్ కూడా సిద్ధం చేశాం. ప్రకటించడం ఒకటే మిగిలింది. సమయం చూసి ప్రకటిస్తాం."

– నందమూరి బాలకృష్ణ, అగ్ర కథానాయకుడు



2

కాంతార.. తమిళ్, మలయాళ రెండు భాషల్లోనూ 'వరాహరూపం' ఒరిజినల్ సాంగ్‌ను అమెజాన్ ప్రైమ్ వీడియో జత చేసింది. ఇక తెలుగు, కన్నడ భాషల్లో యాడ్ చేయాల్సి ఉంది.



## డీజే టిల్లు 2లో ప్రేమమ్ బ్యూటీ మడోన్నా

మాలిక్ రామ్ దర్శకత్వంలో వస్తున్న డీజే టిల్లు 2 సినిమాకి హీరో సిద్దు జొన్నలగడ్డ మాటలు అందిస్తున్నాడు. డీజే టిల్లులో సిద్దు సరసన నేహా శెట్టి నటించి మెప్పించింది. ఇక డీజే టిల్లు 2లో మొదట శ్రీలీలను హీరోయిన్‌గా అనుకున్నట్లు వార్తలు గుప్పుమన్నాయి. అయితే శ్రీలీల ప్లేస్‌లో అనుపమ పరమేశ్వరన్ వచ్చి చేరింది. కానీ ఈ సినిమా నుంచి అనుపమ కూడా అవుట్ అంటూ వార్తలు వస్తున్నాయి. అనుపమ ప్లేస్‌ను ప్రేమమ్ బ్యూటీ మడోన్నా సెబాస్టియాన్ భర్తీ చేస్తుందని చెప్పుకొస్తున్నారు. అక్కినేని హీరో నాగ చైతన్య నటించిన ప్రేమమ్ సినిమాతో అమ్మడు తెలుగు తెరకు పరిచయమైంది. గతేడాది శ్యామ్ సింగరాయ్‌లో కొద్దిసేపు కనిపించి మెప్పించిన ఈ బ్యూటీ కథకు ఫ్లాట్ అయ్యి వెంటనే ఓకే చెప్పిందని టాక్ నడుస్తోంది.



## క్రిస్మస్ వేడుకల్లో సందడి చేసిన మహేష్ తనయుడు

మహేశ్ బాబు తనయుడు గౌతమ్ క్రిస్మస్ వేడుకల్లో భాగంగా స్కూల్‌లో జరిగిన థియేటర్ ప్రదర్శనలో సందడి చేశారు. స్నేహితులతో కలిసి స్టేజ్ మీద డ్యాన్సులు వేస్తూ తన నటనా ప్రతిభను చూపించాడు. ఇందుకు సంబంధించిన వీడియోను తన సోషల్ మీడియా ఖాతాలో షేర్ చేస్తూ గౌతమ్ టాలెంట్‌పై ప్రశంసలు గుప్పించింది నమ్రత. ఈ వీడియోలో గౌతమ్ గెటప్ కొత్తగా, వింతగా కూడా ఉంది. గౌతమ్‌ని అలా చూసిన నెటిజన్లు అచ్చం మహేశ్ బాబులా ఉన్నాడంటూ కామెంట్లు వదులుతున్నారు. గతంలో మహేష్ బాబు- సుకుమార్ కాంబోలో వచ్చిన నేనొక్కడినే సినిమాలో నటించాడు గౌతమ్. ఆ తర్వాత మళ్లీ స్క్రీన్ మీద కనిపించలేదు.



భారత్, బంగ్లాదేశ్ మధ్య తొలి వన్డే మ్యాచ్ డిసెంబర్ 4న జరగనుంది.



## స్టీవ్ స్మిత్, లబుచానే డబుల్ సెంచరీలు.. ఆసీస్ భారీ స్కోర్..

పెర్త్ వేదికగా వెస్టిండీస్‌తో జరుగుతోన్న తొలి టెస్టులో ఆస్ట్రేలియా 4 వికెట్ల నష్టానికి 598 పరుగుల వద్ద ఇన్నింగ్స్ డిక్లేర్ చేసింది. లబుచానే (204), స్టీవ్ స్మిత్ (200 నాటౌట్) డబుల్ సెంచరీలతో రాణించడంతో ఆసీస్ భారీ స్కోరు సాధించింది. ఓపెనర్ వార్నర్ (5) మాత్రమే విఫలం కాగా.. ఆస్ట్రేలియా జట్టులో మిగతా బ్యాటర్లు సత్తా చాటారు. ఉస్మాన్ ఖవాజా 65 పరుగులు చేయగా.. ట్రావిస్ హెడ్ 99 పరుగుల వద్ద ఔట్ కాగానే... ఆసీస్ కెప్టెన్ ప్యాట్ కమిన్స్ ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేశాడు.

### ఫిఫా వరల్డ్ కప్‌లో నేటి మ్యాచ్‌లు

ఘనా x ఉరుగ్వే (రా.8.30గం.కు)


సౌత్ కొరియా x పోర్చుగల్ (రా.8.30గం.కు)

## ఇండియా వర్సెస్ కివీస్.. సిరీస్ కోల్పోడానికి కారణాలివే..



న్యూజిలాండ్‌తో జరిగిన వన్డే సిరీస్‌ను భారత్ 0-1తో కోల్పోయింది. తొలి మ్యాచ్‌లో 7 వికెట్ల తేడాతో ఓడిన భారత్.. ఆ తర్వాత మ్యాచ్‌లకు వర్షం అడ్డంకిగా మారడంతో రెండూ రద్దయ్యాయి. రెండో వన్డేలో భారత్‌కు 12.5 ఓవర్లు బ్యాటింగ్ చేసే అవకాశం లభించగా, మూడో వన్డేలో మొత్తం 47.3 ఓవర్లలో 219 పరుగులకు టీమిండియా ఆలౌటైంది. భారత్ ఓటమికి భారీ కారణం వర్షం అని భావించినట్లయితే పొరపాటే.. వాస్తవానికి టీమిండియా ఓటమికి కారణం మొదటి మ్యాచ్‌లో చేసిన సొంత తప్పిదాలే. హామిల్టన్, క్రైస్ట్‌చర్చ్‌లలో వర్షం కారణంగా 2 మ్యాచ్‌లు రద్దైనప్పటికీ, ముందుగానే ఆధిక్యం సాధించి సిరీస్‌ను ఎలా గెలుచుకోవాలన్నది భారత్ గుణపాఠం నేర్చుకోవాలి. తొలి వన్డేలో భారత్ 306 పరుగులు చేసింది. కానీ ఏం లాభం. ఆ మ్యాచ్‌లో ఘోర పరాభవాన్ని చవి చూసింది. పాత బంతితో ఫాస్ట్ బౌలర్ల పేలవ ప్రదర్శనే దీనికి ప్రధాన కారణం. మూడో వన్డేలోనూ అదే కనిపించింది. దీపక్ చాహర్, అర్ష్‌దీప్‌లు శుభారంభం అందించినా 5-6 ఓవర్ల తర్వాత ఆ ఇద్దరూ లైన్ అండ్ లెంగ్త్ పూర్తిగా కోల్పోయారు. మొదటి మ్యాచ్‌లో, భారత్‌కు ఆరో బౌలర్ ఆప్షన్ కావాల్సి వచ్చింది. అందుకే రెండో మ్యాచ్‌లో హుడాకు అవకాశం ఇచ్చి.. అతడి స్థానంలో మంచి ఫామ్‌లో ఉన్న సంజూ శాంసన్‌ని పక్కన పెట్టారు. అయితే, ఈ మార్పు వల్ల ఎలాంటి ప్రయోజనం లేదు. ఎందుకంటే వర్షం కారణంగా మ్యాచ్ రద్దు అయింది. రిషబ్ పంత్ కూడా భారత ఓటమికి కారణమే. అతడు బ్యాట్‌తో పెద్దగా ప్రభావం చూపించలేకపోయాడు. కివీస్‌తో జరిగిన తొలి వన్డేలో 15 పరుగులు మాత్రమే చేయగలిగిన అతడు మూడో వన్డేలోనూ 10 పరుగులు మాత్రమే చేశాడు. మిడిలార్డర్ బ్యాటర్లు జట్టును ఓటమి దిశగా పయనించేలా చేశారు.

చైతన్యరథం






చంద్రబాబు పోలవరం సందర్శిస్తానంటే ప్రభుత్వానికి భయమెందుకు. పోలవరాన్ని నిషేధిత ప్రాంతంగా మారుస్తున్నారు. వాస్తవాలు వెలుగులోకి వస్తాయని కుట్రలు పన్నుతున్నారు. - గోరంట్ల బుచ్చయ్య చౌదరి, ఎమ్మెల్యే

# లద్ధాఖ్ సానువుల్లో నారా బ్రాహ్మణి సాహసయాత్ర

హెరిటేజ్ ఫుడ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నారా బ్రాహ్మణి లద్ధాక్ పర్వత సానువుల్లో బైక్ యాత్ర నిర్వహిస్తున్నారు. అసలు సిసలైన ఆధ్యాత్మిక అనుభవం అన్వేషణ కోసమే తాము ఈ యాత్ర చేపట్టినట్టు బ్రాహ్మణి వెల్లడించారు. యువ పారిశ్రామిక వేత్తలు, వివిధ సంస్థల సిఈఓలు సభ్యులుగా వున్న యంగ్ ప్రెసిడెంట్స్ ఆర్గనైజేషన్ (వైపిఓ) 'ద లద్ధాఖ్ క్వెస్ట్' పేరుతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ సాహసయాత్ర బ్రాహ్మణి పసుపురంగు బైక్‌తో పాల్గొన్నారు. యాత్రలో పాల్గొన్న వారి అనుభవాలతో వైపిఓ ఒక లఘు చిత్రాన్ని రూపొందించింది. యాత్రలో పాల్గొన్న బ్రాహ్మణి మార్గమధ్యంలో ఎదురైన బౌద్ధ భిక్షువులకు అభివాదం చేసుకుంటూ ముందుకు సాగిపోయారు.






## ఈ కంపెనీలోనే మహిళా ఉద్యోగులు ఎక్కువ..

మనదేశంలో ఈ కంపెనీలోనే మహిళా ఉద్యోగులు ఎక్కువ.. ఆ తర్వాతి స్థానం వీటిదే..! మనదేశంలో మహిళా ఉద్యోగులు ఎక్కువ మంది ఉన్న కంపెనీగా టాటా కన్సల్టెన్సీ(టీసీఎస్) సర్వీసెస్ నిలిచింది. ముంబై కేంద్రంగా ఉన్న ఈ ఐటీ కంపెనీలో 2.1 లక్షల మంది మహిళలు వివిధ హోదాల్లో పనిచేస్తున్నారు. బర్‌గండి ప్రైవేట్ (యాక్సిస్ బ్యాంక్‌కు చెందిన ప్రైవేట్ సంస్థ), హురన్ ఇండియా అనే సంస్థలు నిర్వహించిన సర్వేలో ఈ విషయం బయటపడింది. ఈ సర్వే కోసం మనదేశంలోని 500 కంపెనీలపై స్టడీ చేసింది. టీసీఎస్‌లో ప్రస్తుతం 5,92,195 ఉద్యోగులు ఉన్నారు. వీళ్లలో 35శాతం మంది మహిళలే కావడం విశేషం. టీసీఎస్ తర్వాత ఎక్కుమంది మహిళా ఉద్యోగులు ఉన్న 5 సంస్థలు ఇవే.. దాదాపు 1.25 లక్షల మంది మహిళా ఉద్యోగులతో ఇన్ఫోసిస్ రెండో స్థానంలో ఉంది. విప్రోలో 88,946 మంది మహిళలు పనిచేస్తున్నారు. హెచ్‌సీఎల్ టెక్నాలజీస్‌లో 62,780 మంది. రిలయన్స్ ఇండస్ట్రీస్‌లో 62, 560 మంది మహిళలు వివిధ హోదాల్లో ఉద్యోగాలు చేస్తున్నారు. టీసీఎస్‌ను 1968లో ఏప్రిల్ 1వ తేదీన ఫకీర్ చంద్ కోహ్లీ, జేఆర్‌డీ టాటా ప్రారంభించారు. ముంబై కేంద్రంగా ఉన్న ఈ కంపెనీకి 46 దేశాల్లో బ్రాంచీలు ఉన్నాయి. ప్రపంచవ్యాప్తంగా ఈ కంపెనీలో 6 లక్షల మందికి పైగా ఉద్యోగులు ఉన్నారు.

## సంక్షిప్తం

### భారీ జరిమానా

సుప్రీం కోర్టు మార్గదర్శకాల మేరకు సింగల్ యూజ్ ప్లాస్టిక్‌పై భారీగా జరిమానాలు విధిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. వాటి ప్రకారం 50 వేల నుంచి లక్ష రూపాయల వరకు జరిమానా విధించే అవకాశం ఉంది.ఈ మేరకు చట్టాన్ని సవరించారు.

### టీఏ పెంపు

కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు మరో శుభవార్త. వారికి ట్రావెల్ అలవెన్స్ పెంచనున్నట్లు కేంద్రం తాజాగా నిర్ణయం తీసుకుంది. ఈ అలవెన్స్ పెంపు తేజస్, దురంతో, రాజధాని వంటి ఎక్స్‌ప్రెస్ రైళ్ళ ప్రయాణానికి సైతం వర్తిస్తుంది.

### రికార్డు

సుప్రీం కోర్టు మహిళా న్యాయమూర్తులతో ఏర్పాటు చేసిన ధర్మాసనం ఒక్కరోజే 32 పిటీషన్లపై విచారం జరిపి రికార్డు సృష్టించింది. వాటిలో బదిలీ, బెయిల్ పిటీషన్లు పదేసి వంతున ఉన్నాయి. జస్టిస్ హిమకోహ్లీ, జస్టిస్ బెలా ఎం త్రివేదిలతో కూడిన ధర్మాసనాన్ని ఏర్పాటు చేశారు.

## ప్రయోజనం

ఇదేం ఖర్మ కార్యక్రమం తమ పార్టీ ఎన్నికల మేనిఫెస్టో తయారీకి బాగా ఉపయోగపడుతుందని శ్రీకాకుళం ఎంపీ రామ్మోహన్నాయుడు అన్నారు. ఈ కార్యక్రమంలో సాంకేతిక పరిజ్ఞానం ద్వారా ప్రజాభిప్రాయం సేకరిస్తున్నారు. చంద్రబాబు సీఎం అయితేనే రాష్ట్ర భవిష్యత్ బాగుంటుంది. కొంత మంది ముందస్తు ఎన్నికలపై మాట్లాడటం చూస్తుంటే వారికి భయం పట్టుకుందని పేర్కొన్నారు.



LISTEN

'ఇదేం ఖర్మ ఈ రాష్ట్రానికి' కార్యక్రమంలో భాగంగా మార్కాపురం పట్టణంలో ఇంటింటికి ప్రచారం నిర్వహిస్తున్న మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి.

కేసు కొట్టివేత

## నారా లోకేష్‌కు హైకోర్టులో ఊరట

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌కు హైకోర్టులో ఊరట లభించింది. గతంలో సూర్యారావుపేట పోలీసులు లోకేష్‌పై నమోదు చేసిన కేసును హైకోర్టు శుక్రవారం కొట్టివేసింది. కోవిడ్ నిబంధనలును ఉల్లంఘించారంటూ గతంలో విజయవాడలోని సూర్యారావుపేట పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు అయ్యింది. లోకేష్ దాఖలు చేసిన క్వాష్ పిటీషన్‌పై తీర్పు ఇచ్చింది.



నిరసన

## గవర్నర్‌ను కలిసిన న్యాయవాద జేఏసీ

ఆంధ్రప్రదేశ్‌లో ఇరువురి జడ్జీలను బదిలీ చేస్తూ సుప్రీం కోర్టు కొలీజియం తీసుకున్న నిర్ణయంపై న్యాయవాదులు గత కొద్ది రోజులుగా నిరసన వ్యక్తం చేస్తున్నారు. న్యాయవాదుల జేఏసీ అధ్వర్యంలో ఆందోళన జరుగుతుంది. ఈ నేపథ్యంలో జేఏసీ సభ్యులు జడ శ్రావణ్‌కుమార్, రాజేంద్రప్రసాద్, వెంకయ్య తదితరులు శుక్రవారం గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్‌ను కలిసి వినతి పత్రం ఇచ్చారు.

# అపురూప ప్రజాస్పందన

తెలుగుదేశం అధినేత నారా చంద్రబాబు నాయుడి మూడు రోజుల గోదావరి పర్యటనకి కనీవినీ ఎరుగని రీతిలో ప్రజాస్పందన లభించింది. పర్యటన ఆసాంతం పిన్నలు. పెద్దలు ఆయనకు బ్రహ్మరథం పట్టారు. నిడిదవోలులో చివరిరోజున జరిగిన రోడ్ షోలో టీడీపీ అధినేత ప్రసంగాన్ని వినేందుకు తండోపతండాలుగా జనం వచ్చారు.


నిడదవోలులో బ్రహ్మరథం


పొంగిన అభిమానం


తెలుగు మహిళలతో సమావేశం


దివ్యాంగుడికి భరోసా








పోలవరం వద్ద నిరసన

ప్రత్యేక వార్తలు

చైతన్యరథం

https://www.telugudesam.org/




# వైసిపి సైకోలందరినీ మ్యూజియంలో పెట్టిస్తా!

## తాడేపల్లి గూడెంలో చంద్రబాబునాయుడు సింహగర్జన

(చైతన్యరథం ప్రత్యేక ప్రతినిధి - రాజమండ్రి)

ఈ ముఖ్యమంత్రి ఒక సైకో. ఊరికొక సైకోను తయారుచేసి వదలుతున్నాడు...అధికారంలోకి వచ్చాక వైసిపి సైకోలందరినీ మ్యూజియంలో పెట్టిస్తానని తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడు సింహగర్జన చేశారు. ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా పశ్చిమగోదావరి జిల్లాలో మూడోరోజైన శుక్రవారం చంద్రబాబునాయుడు పర్యటనలకు ప్రజలనుంచి అనూహ్య స్పందన లభించింది. నిడదవోలు, తాడేపల్లి రోడ్ షోలకు ఇసకేస్తే రాలనంత జనం హాజరయ్యారు. దారిపొడవునా పొడవునా చంద్రన్నకు వయసుతో సంబంధం లేకుండా వృద్ధులు, మహిళలు, చిన్నపిల్లలు సైతం ఎదురేగి స్వాగతం పలికారు. తాడేపల్లిగూడెం సభలో చంద్రబాబునాయుడు మాట్లాడుతూ... ఇక్కడి మంత్రి చిలకకొట్టు సత్యనారాయణ నాకు వ్యతిరేకంగా పోస్టర్లు పెట్టిస్తున్నాడు. అయితే నేను ప్రజల గుండెల్లో ఉన్నానన్న విషయాన్ని ఆయన మర్చిపోయారని అన్నారు.

**బాబాయిని చంపిన సిఎం అవసరమా?**

వివేకానంద హత్యకేసులో తాజాగా నెలకొన్న పరిణామాలపై చంద్రబాబునాయుడు మాట్లాడుతూ... ముఖ్యమంత్రి అధికార దుర్వినియోగం చేస్తూ ఇప్పటికీ దోషులను కాపాడు తున్నారని భావించి ఆయన కుమార్తె కేసును వేరే రాష్ట్రానికి బదిలీ చేయాలని కోరారని తెలిపారు. సుప్రీంకోర్టు ఆమెతో ఏకీభవించి వాస్తవాలను వెలికితీసేందుకు తెలంగాణా కోర్టుకు ట్రాన్స్ ఫర్ చేశారు. బాబాయ్ ని చంపిన సిఎం మనకు అవసరమా అని చంద్రబాబునాయుడు ప్రశ్నించారు. చిలకకొట్టు సత్య నారాయణ నువ్వు చెప్పవయ్యా, నువ్వుకూడా నీ బాబాయిని చంపేసి గుండెపోటు అంటావా? వైఎస్సార్ కాంగ్రెస్ గూండాలను అడుగుతున్నా, బాబాయిని చంపినోడిని ఇంకా మీరు సపోర్టు చేస్తారా అంటూ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.

**బాబాయిని చంపిందెవరో చెప్పు!**

నేను ముఖ్యమంత్రిని ఒకేఒక ప్రశ్న అడుగుతున్నా. ఇప్పటికైనా బాబాయిని ఎవరు చంపారో చెప్పు, ముఖ్యమంత్రిగా ఉండాలంటే చెప్పు. లేదా ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసి నేను తప్పు చేశానని లొంగిపోవాలని చంద్రబాబు నాయుడు డిమాండ్ చేశారు. సమాధానం చెప్పకుండా జగన్ ఇలాగే కొనసాగడానికి మీరు ఒప్పుకుంటారా? వైసిపి నాయకులారా ఇప్పటికైనా మీరు మారండి. మీ సైకో సిఎం, చిలకకొట్టు సత్యనారాయణ మిమ్మల్ని కాపాడలేరని అన్నారు.

**జగన్ రెడ్డి కొత్తపథం ఉయ్యాలబాట**

తమ్ముళ్లూ...కొత్తగా సిఎం ఒక స్కీమ్ పెట్టారు. దానిపేరు ఉయ్యాల బాట. రోడ్లపై వెళ్తుంటే ఉయ్యాలలో ఊగినట్లుగా ఉంటోంది. నా పర్యటన రూటులో ఊగిఊగి నడుమునొప్పి వచ్చింది. నిన్నటి రోజున ఒక కిలోమీటరుకు వందల గుంతలు కన్పించాయని చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. జగన్ రెడ్డీ రాగాలు తీస్తావ్ కదా... నువ్వు వచ్చి ఈ రోడ్లపై తిరుగుచూద్దాం... ఈ గోతుల్లోనే నిన్ను జనం పూడ్చే పరిస్థితి వస్తుంది జాగ్రత్త అంటూ నిప్పులు చెరిగారు. ఇటీవల కాలంలో ఆసుపత్రుల్లో నడుం నొప్పి పేషెంట్లు ఎక్కువయ్యారని చమత్కరించారు. నేనున్నపుడు రోడ్ల ఎలా ఉన్నాయి? వాజ్ పేయితో చెప్పి ఒప్పించి రాష్ట్రంలో తొలిసారిగా గోల్డెన్ క్వాడ్రేంగిల్ రోడ్డును చెన్నయ్ -నెల్లూరు నడుమ వేయించా. అది తెలుగుదేశం అభివృద్ధి బాట అని అన్నారు.

**కరుడుగట్టిన నేరస్థుడు ఎ2**

నిడదవోలు సభలో చంద్రబాబునాయుడు మాట్లాడుతూ ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో మునిగితేలిన కరుడుగట్టిన నేరస్థుడు ఎ2 తన పోయిందని కొత్తనాటకం మొదలుపెట్టాడు, ఆయన ఫోన్ పోయిందంటే మీరు నమ్ముతారా అని ఎద్దేవా చేశారు. ఈ కేసులో ఇప్పటివరకు నిందితులు 170 ఫోన్లు ధ్వంసం చేశారు. దీనినిబట్టి ఎ2 ఫోన్ ఏమైందో మనకు అర్థం కావడం లేదా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో విధ్వంసమే ఎజెండాగా నిరంకుశ పాలన చేస్తున్న జగన్ రెడ్డి ప్రభుత్వాన్ని స్థంభింపజేయాలని పిలుపునిచ్చారు.

